తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం | సూర్యాపేట | యాద్రాద్రి భువనగిరి

ఆదివారం
31 ఆగష్టు 2025

పేజీలు : 8



## బైండోవర్ నిబంధనలకు కట్టుబడి ఉండాలి

○ సమస్యలు సృష్టించిన, ప్రోత్సహించిన, సహకరించిన చట్టపరమైన కఠిన చర్యలు

○ అసాంఘిక కార్యక్రమాలు, గంజాయి వినియోగం, రవాణాకు సంబంధించి సమాచారాన్ని పోలీసులకు అందించాలి..

○ సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** పాత నేరస్తులకు, హిస్టరీ షీట్స్ కలిగిన వ్యక్తులకు, గంజాయి కేసులో ఉన్న నిందితులకు చట్టపరిధిలో నడుచుకోవాలని జిల్లా ఎస్పీ కె.నరసింహ అన్నారు. సూర్యాపేట సబ్ డివిజనల్ పరిధిలో పోలీస్ స్టేషన్ ల నందు నమోదు కాబడిన పాత నేరస్తులకు, హిస్టరీ షీట్స్ కలిగిన వ్యక్తులకు, గంజాయి కేసుల్లో ఉన్న నిందితులకు శనివారం సూర్యాపేట పట్టణంలో రవి కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నందు సూర్యాపేట డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ చట్టాల గురించి, వ్యక్తిగత ప్రవర్తనల గురించి, ప్రవర్తనలో మార్పుల గురించి, చట్ట పరిధిలో నడుచుకోవడం మొదలగు అంశాల గురించి అవగాహన కల్పించారు. అలవాటుగా సమస్యలు సృష్టించే వారిని, నేరాలకు పాల్పడే వారిని, గంజాయి రవాణా వినియోగం చేసే వారిని హెచ్చరించారు. అలవాటుగా అదే రకమైన నేరానికి పాల్పడితే పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపుతామని తెలిపారు. ఇలాంటి వ్యక్తులను ముందస్తుగా కౌన్సెలింగ్ నిర్వహిస్తామని, బైండోవర్ చేయడం జరుగుతుందన్నారు. బైండోవర్ అనేది మళ్లీ నేరానికి పాల్పడనని ఇచ్చే హామీ, బైండోవర్ నిబంధనలు ఉల్లంఘిస్తే అలాంటివారిని పూచి నగదును జమ చేయిస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో, పట్టణాల్లో శాంతియుత వాతావరణం కోసం పోలీస్ శాఖ అనుక్షణం కృషి చేస్తుందని తెలిపారు.ఎవరైనా వ్యక్తులు ఇతరులను ఇబ్బందులకు గురి చేయడం, సమస్యలు సృష్టించడం సమస్యలు సృష్టించే వారిని ప్రోత్సహించడం సహకరించడం లాంటివి చేస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ స్టేషన్ ల నందు ఒకసారి నేర ప్రవర్తన కలిగిన వ్యక్తిగా నమోదు చేయబడితే భవిష్యత్తులో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఉద్యోగాలు పొందే విషయంలో, విదేశాలకు వెళ్లే క్రమంలో ఇబ్బందులు ఎదురవుతాయని గుర్తు చేశారు. గంజాయి మత్తులో భవిష్యత్తును కోల్పోతున్న యువతను సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.గంజాయి మాదకద్రవ్యాల వల్ల యువశక్తి నిర్వీర్యం అవుతుందని, యువత ఇలాంటి వాటి నుండి దూరంగా ఉండాలని కోరారు. చెడు ప్రవర్తన కలిగిన వ్యక్తిగా పోలీస్ స్టేషన్ నందు రికార్డులో నమోదైన వ్యక్తి 10 సంవత్సరాల కాలంలో ఎలాంటి నేరానికి పాల్పడకుండా ఉన్నట్లయితే అలాంటి వ్యక్తుల యొక్క పేర్లను తొలగించడానికి పోలీస్ శాఖ ప్రయత్నం చేస్తుందని హామీ ఇచ్చారు. ఒక వ్యక్తిని మానసికంగా శారీరకంగా ఇబ్బందులకు గురి చేయడం అనేది నేరమని తెలిపారు. సంప్రదాయమైన ఉత్సవాలను ప్రజలందరూ మతాలకతీతంగా కలిసి మెలిసి జరుపుకోవాలని,ఎక్కడ కూడా ఇతరులను ఇబ్బందులకు గురి చేయకుండా మిగతా 2లో



## యూరియా కోసం చెప్పులు కాపలా

వార్తా లోపలి పేజీలో




### సమాజ స్నేహితులు.. జర్నలిస్టులు..

భువనగిరిలో జరిగిన ఎంజేఎఫ్ జిల్లా నూతన కార్యవర్గ, ప్రమాణ స్వీకార సభలో..

మైనారిటీ జర్నలిస్ట్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు.సయ్యద్ యూసుఫ్ బాబు

8

### ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన గిరిజన మహిళ

7



## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

భువనగిరి పట్టణం లో జగ్జీవన్ రామ్ చౌరస్తాలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసిన బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నాపురం బలరాం

**యాదాద్రి భువనగిరి ఆగస్టు 30 (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలో భువనగిరి పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో స్థానిక జాగ్జీవన్ రామ్ చౌరస్తాలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ మాట్లాడుతూ బీహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ దేశ ప్రధాని నరేంద్ర మోడీ స్వర్గస్తురాలైనటువంటి మాతృ మూర్తి పైన అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను మిగతా 2లో

## నిష్పక్షపాతంగా ఓటర్ జాబితాను సిద్ధం చేయాలి

మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ మాలెంపాటి



**వేములపల్లి ఆగస్టు 30 (జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అధికారులు వివిధ పార్టీల రాజకీయ నాయకులు సమన్వయంతో సహకరించి నిష్పక్షపాతంగా ఓటర్ జాబితాలు సిద్ధం చేయాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ మాలెంపాటి అన్నారు. ఎన్నికల సంఘం, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి ఆదేశాల మేరకు శనివారం వేములపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఎంపీడీఓ దండ జితేందర్ రెడ్డి అధ్యక్షతన మండలంలోని జాతీయ,ప్రాంతీయ రాజకీయ పార్టీల మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులతో ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్ ల ఏర్పాటు పై సలహాలు సూచనలు అందించేందుకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశంలో సబ్-కలెక్టర్ మిర్యాలగూడ అమిత్ నారాయణ పాల్గొని పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ జాతీయ,ప్రాంతీయ రాజకీయ పార్టీల మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు హాజరై మండలంలో స్థానిక-సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు మిగతా 2లో

### గుంత పడిన రోడ్డు

వాహనదారులకు ఇబ్బందులు,ప్రమాదాల భయం..



6

### 12 గంటలు శ్రమించి వరదలో చిక్కుకున్న వ్యక్తిని కాపాడిన ఎన్‌డిఆర్ఎఫ్



5లో

# పలు గ్రామాల ఓటర్ల జాబితాలో అవకతవకలు



**అనర్హులను గుర్తించి, తప్పుల్లేని జాబితాను సవరించాలి**

**బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి**

**రామన్నపేట, ఆగస్టు 30 (జనంసాక్షి):** మండలంలోని పలు గ్రామాల ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక తహసిల్దార్ లాల్ బహుదూర్ శాస్త్రి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పలు గ్రామాల్లో 20 సంవత్సరాల నుండి ఓటు హక్కు లేని వారికి, బయట నివాసం ఉంటున్న వారికి గ్రామాలలో ఓటు హక్కు కల్పించడం జరిగిందన్నారు. అలాగే ఒక వార్డులో ఉన్నటువంటి ఓటర్లను మరో వార్డుకు బదిలీ చేయడం. ఒక కుటుంబంలోని ఓటర్లు పలు వార్డులలో ఉండడం, ఆరేడు సంవత్సరాల నుండి వివాహం అయినవారికి గ్రామాలలో ఓటు హక్కు ఉండడం, వారి అత్తగారింటి వద్ద కూడా ఉండడం ఏంటని అన్నారు. ఒక్కొక్క ఓటర్ కు రెండు మూడు ఓట్లు ఉండడం, అర్హులైన వారికి ఓటు హక్కు లేకపోవడం విడ్డూరం అని అన్నారు. ఇలా చాలా గ్రామాలలో ఓటర్ జాబితా సక్రమంగా లేదని ఓటర్ జాబితాను సవరించి అనర్హులను ఓటర్ జాబితా నుండి తొలగించి అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ పున్న వెంకటేశం సిరిపురం గ్రామ శాఖ అధ్యక్షుడు బండ శ్రీనివాస్ రెడ్డి మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు కూనూరు ముత్తయ్య, ఆవుల శ్రీధర్ నాయకులు పులిపలుపుల వీరస్వామి, ఎడ్ల రామచంద్రారెడ్డి, గడ్డం యాదగిరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఫ్రెషర్స్ పార్టీ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది

**ప్రియదర్శిని విద్యా సంస్థల కరస్పాండెంట్ డాక్టర్ పశ్య శ్రీనివాసరెడ్డి**

**హుజూర్ నగర్, ఆగస్టు 30 (జనంసాక్షి):** ఫ్రెషర్ పార్టీతో కొత్తగా కళాశాలలో చేరిన విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని ప్రియదర్శిని విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ పశ్య శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం ప్రియదర్శిని జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సిహెచ్ బాలు ఆధ్వర్యంలో జరిగిన ఫ్రెషర్స్ పార్టీలో ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలో ప్రతిభ దాగి ఉంటుందని దానిని గుర్తించడం బాధ్యత అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ,నిత్య కృషితో లక్ష్యాలను సాధించి సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా విద్యార్థులు మారాలన్నారు.అనంతరం విద్యార్థుల చేత రూపొందించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## నిష్పక్షపాతంగా ఓటర్ జాబితాను సిద్ధం చేయాలి

**మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ మాలెంపాటి**

అవసరమైన సలహాలు, సూచనలు చేశారు. పోలింగ్ స్టేషన్ లు ఏర్పాటులో ఒకే కాంప్లెక్స్ పరిధిలో ఉండేలా వార్డుల వారిగా ఓటర్ల బై-ఫర్కేషన్ లో సమతుల్యత ఉండేలా చూడాలన్నారు, ఒకే కుటుంభం ఓట్లు ఒకే వార్డు పరిదిలో ఉండేలా చూడాలని పలువురు కోరటం జరిగింది.

## ఆదర్శ పాఠశాలలో మిగిలిన సీట్లకు స్పాట్ అడ్మిషన్

**మిర్యాలగూడ ఆగస్టు 30 ( జనంసాక్షి)** దామరచర్ల మండల పరిధిలోని బోత్తలపాలెంలో గల ఆదర్శ పాఠశాలలో 2025-2026 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు అదే విధంగా ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ,బైపీసీ, ఎంఈసి,సీఈసీ గ్రూపులలో మిగిలి ఉన్న ఖాళీల భర్తీకి స్పాట్ అడ్మిషన్స్ తీసుకోవడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ పోతురాజు నరహరి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆసక్తి గల విద్యార్థులు తమ యొక్క టీసీ,స్టడీ కండక్ట్,ఆధార్ కార్డ్ జిరాక్స్,రెండు పాస్ ఫోటోలతో పాఠశాల పని వేళలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఇంటర్ ప్రథమ సంవత్సరంలో బాలికలకు పరిమితిగా ఉచిత హాస్టల్ సీటు ఉన్నాయని కాబట్టి పదవ తరగతి పూర్తి చేసిన బాలికలు వెంటనే ప్రిన్సిపాల్ ను నేరుగా గాని, 9885761013 చరవాణి ద్వారా గాని సంప్రదించాలని కోరారు..





రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దహనం

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

ఆ వ్యాఖ్యలను ఖండిస్తూ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. మరి ఒకసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే తీవ్ర చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది మహిళల పట్ల గౌరవం లేని కాంగ్రెస్ నాయకుడు మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడడం సరికాదు అని మహిళల చేత బుద్ధి చెప్పిస్తాం తక్షణమే రాహుల్ గాంధీ దేశ మహిళలకు క్షమాపణ చెప్పాలని వ్యాఖ్యలని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పట్నం శ్రీనివాస్ పన్నాల చంద్రశేఖర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ కాదూరి అచ్చయ్య కొప్పుల యాదిరెడ్డి జిల్లా కార్యదర్శులు వైజయంతి గారు మేడి కోటేష్ జిల్లా మీడియా కన్వీనర్ ఆకుతోట రామకృష్ణ జిల్లా కార్యాలయ కార్యదర్శి మంగు నరసింహారావు జిల్లా నాయకులు సూర్వి శ్రీనివాస్ గారు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దుర్గాపతి లక్ష్మీనారాయణ గౌడ్, మహమూద్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడత భాస్కర్ కొల్లోజు సతీష్ దయ్యాల కుమార్ కోటి రమేష్ రత్నపురం శ్రీశైలం ఎదుగని సంతోష్ నాగు వినోద్ మాటూరి అనిల్ శ్రీనివాస రావుసిద్దు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బైండోవర్ నిబంధనలకు కట్టుబడి ఉండాలి

సంతోషకరంగా ఉత్సవాలు నిర్వహించుకోవాలని కోరారు. చట్టాలపై ప్రతి పౌరుడు కనీస అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రస్తుత సమాజంలో సైబర్ మోసాలు మాదకద్రవ్యాలు చాలా తీవ్రమైన ప్రభావం చూపుతున్నాయని వీటి అనర్ధాల గురించి ప్రజలు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోలీస్ రికార్డ్స్ నందు నమోదైన పాత నేరస్తులపై నిరంతరం నిఘా ఉంటుందని తెలిపారు. సూర్యాపేట డివిజన్ పరిధిలో పోలీస్ స్టేషన్ లలో పాత నేరస్తులుగా ఉన్న, గంజాయి రవాణా వినియోగం కేసులో ఉన్న సుమారు 200 మంది హాజరయ్యారు.ఈ సమావేశంలో సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్లు వెంకటయ్య, రాజశేఖర్, నాగేశ్వరరావు, నరసింహారావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు,ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## మునిపంపుల నుండి బోటిమీది గూడెం వరకు వెంటనే సిసి రోడ్డు నిర్మించాలి

**సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం**

**రామన్నపేట, ఆగస్టు 30 (జనంసాక్షి):** మండలంలోని మునిపంపుల గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ.. గ్రామంలో అనేక సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని వెంటనే సమస్య పరిష్కరించుటకు ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు. మునిపంపుల నుండి బోటు మీది గూడెం వరకు ఉపాధి హామీ జాతీయ పథకం నిధుల ద్వారా పనుల జాతరలో భాగంగా ప్రత్యేక నిధులు కేటాయించి వెంటనే సిసి రోడ్డు నిర్మించాలని అన్నారు. చెరువు కింద అలుగుళ్ళలో చిన్న వర్షం పడితే గీత కార్మికులు దాటలేక ప్రమాదాల బారిన పడుతున్నారని వెంటనే నూతన బ్రిడ్జిని నిర్మాణం చేయాలని అన్నారు. గ్రామంలో కుక్కలు ,కోతుల బెడద తీవ్రంగా ఉందని అన్నారు. గ్రామ ప్రధాన రోడ్డు ధ్వంసమై గుంతలమయంగా మారి ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే మరమ్మతులు చేయాలని అన్నారు. గుర్రపు డెక్క పేరుకుపోయి రాచకాలువ తెగిపోయే ప్రమాదం ఉందని వెంటనే అధికార యంత్రాంగం చొరవ చూపాలని కోరారు. గ్రామ సమస్యలు పరిష్కరించకపోతే ప్రజలతో పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యురాలు జంపాల అండాలు, మండల కమిటీ సభ్యుడు తొలుపునూరి శ్రీనివాస్, శాఖ కార్యదర్శి తాళ్లపల్లి జితేందర్, సహాయ కార్యదర్శి గంటెపాక శివకుమార్, నాయకులు తొలుపునూరి చంద్ర శేఖర్,ఉండ్రాతి నర్సింహా,ఎండీ మైనొద్దీన్, జోగుల శ్రీనివాస్,పులిపాలుపుల నాగార్జున,జంపాల ఉమాపతి, గునుగుంట్ల సత్యనారాయణ,శిరీషాల యాదగిరి, పొన్న ఉప్పలయ్య,జోగుల ధనలక్ష్మి,ఆకుల ఉపేందర్, జోగుల సాయి, బత్తిని సందీప్, బూడిద నర్సింహా, శ్రీకృష్ణ, నోముల మంగమ్మ,హేమలత,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## మునిపంపుల గ్రామ సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ ముందు సిపిఎం ధర్నా





12 గంటలు శ్రమించి వరదలో చిక్కుకున్న వ్యక్తిని

# కాపాడిన ఎస్‌డిఆర్‌ఎఫ్

రామన్నపేట ఆగస్టు 30 (జనంసాక్షి): గత మూడు రోజులుగా జిల్లాలో కురుస్తున్న భారీ వర్షానికి వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. కాగా లక్ష్మాపురం మూసీ నదిలో ప్రమాదవశాత్తు వ్యక్తి పడి కొట్టుకుపోయిన సంఘటన శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన కానుకుంట్ల మత్స్యగిరి (24) ప్రమాదవశాత్తు శుక్రవారం సాయంత్రం లక్ష్మాపురం మూసి బ్రిడ్జి మీద నుండి పడి నీటిలో పడి కొట్టుకుపోయాడు. నదిలో కొట్టుకుపోతూ ఒక బండరాయి పట్టుకొని ఆగిపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన మూసి బ్రిడ్జి దగ్గరికి వచ్చి రెస్క్యూ ఆపరేషన్ ఎస్ డి ఆర్ ఎఫ్, ఫైర్ సిబ్బందితో నదిలో పడిన వ్యక్తిని కాపాడే ప్రయత్నం చేశారు. నది ప్రవాహం ఎక్కువగా ఉన్నందున రాత్రి సమయంలో వీలు కాలేదని శనివారం ఉదయం వ్యక్తిని కాపాడమని పోలీసులు తెలిపారు. కలెక్టర్, ఎమ్మెల్యే పర్యవేక్షణ మేరకు ఎస్ డి ఆర్ ఎఫ్ బృందం, ఫైర్ సిబ్బంది 12 గంటలు శ్రమించి వ్యక్తిని కాపాడినందుకు గ్రామస్తులు, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో శేఖర్ రెడ్డి తాసిల్దార్ లాల్ బహదూర్ శాస్త్రి ఎంపీడీవో రాములు, సిఐ వెంకటేశ్వర్లు ఎస్సైలు నాగరాజు, యుగంధర్ డీఎఫ్ఓ మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో హార్టికల్చర్ యూనివర్సిటీని ఏర్పాటు చర్యలు తీసుకోవాలి

వ్యవసాయ కమిషనర్ రాష్ట్ర చైర్మన్ కోదండ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న గోలి జగాల్ రెడ్డి




కనగల్, ఆగస్టు 30 (జనంసాక్షి) జిల్లా కేంద్రంలో హార్టికల్చర్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిఉద్వాన పంటలు పండించిన రైతులకు అందుబాటులో తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూవ్యవసాయ కమిషన్ రాష్ట్ర చైర్మన్ కోదండ రెడ్డికి జిల్లా కిసాన్ సెల్ కన్వీనర్ గోలి జగాల్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. జిల్లా కేంద్రానికి విచ్చేసిన చైర్మన్ ను మర్యాద పూర్వకంగా కలిసి రైతులకు సబ్సిడీపై అందిస్తున్న డ్రిప్పు, వ్యవసాయ పరికరాలు, పంపు సేట్లు, రోటవేటర్లు, బ్రష్ కట్టర్లు, ఎక్కువ మొత్తంలో ఇవ్వాలని, జిల్లా కేంద్రంలో ఉన్న బత్తాయి మార్కెట్లో రైతులకు శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసి మార్కెట్లో వాణిజ్య పంటలను కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ఉపాధి హామీ నిధుల నుండి రైతులు పొలాలకు వెళ్లే దారులను వారే స్వయంగా నిర్మించుకునేటట్లు అవకాశాలు కల్పించాలని, వ్యవసాయ పనులకు ఉపాధి కూలీలను అనుసంధానం చేసి రైతుల కు వ్యవసాయ పెట్టుబడులు తగ్గించాలని, అసైన్డ్ భూములను పట్టాలు పొందిన రైతులకు కో-ఆపరేటివ్ బ్యాంకుల నుంచి పంట రుణాలను తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, జిల్లాలో పత్తి మిల్లుల సంఖ్యను పెంచి మధ్య దళారుల భారీ నుంచి రైతులను కాపాడి వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధర పొందే విధంగా చొరవ చూపాలని, పామాయిల్ తోటలపై రైతులు ఆసక్తి చూపుతున్నందున జిల్లా పరిధిలో పామాయిల్ ఫ్యాక్టరీని ప్రభుత్వ నిధులచే ఏర్పాటు చేయాలని విన్నవించుకున్నా రు. చైర్మన్ ను కలిసిన వారిలో మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి హఫీజ్, రామచంద్రపురం మాజీఉపసర్పంచ్ ఏమి రెడ్డి దిలీప్ రెడ్డి, అడ్వకేట్ వెంకట్ రెడ్డి, నాగరాజు తదితరులు ఉన్నారు.

# యూరియా కోసం రోడ్డెక్కిన రైతన్నలు

రైతులకు తగినంత యూరియా సరఫరా చేయాలి : తహసిల్దార్ కార్యాలయం ఎదుట రైతులతో ధర్నా..



తుంగతుర్తి ఆగస్టు 30 (జనం సాక్షి) రైతులకు సరిపడ తగినంత యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో తుంగతుర్తి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి శనివారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, బిజెపి జిల్లా నాయకులు గాజుల మహేందర్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాము లు గౌడ్, సిపిఎం నాయకులు కోట రామస్వామి తో పాటు అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు యూరియా అందించడం లో విఫలమైందని, దీనిపై ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తోందని ఆరోపించారు. పలువురు రైతులు మాట్లాడుతూ... గత కొన్ని రోజులుగా పగలు రాత్రి అని తేడా లేకుండా యూరియా బస్తాల కోసం తిరుగుతున్నామని, అయినా కూడా ఒక్క బస్తా కూడా దొరకడం లేదని మహిళా రైతు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయానికి సరైన సమయంలో యూరియా అందక పంట లు నష్టపోతున్నామని మండి పడ్డారు. తాసిల్దార్ కార్యాలయానికి వచ్చిన తహసిల్దార్ దయానందం రైతులతో మాట్లాడి మరో రెండు రోజుల్లో యూరియా వస్తుందని రైతులందరికీ అందించే ఏర్పాటు చేస్తామని రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు. మండల కేంద్రంలోని ఫెర్టిలైజర్ షాపు యజమానులు తమ షాపుల్లో నిలువ యూరియాను ఉంచుకొని అధిక ధరలకు విక్రయిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ నిరసనలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం తహసిల్దార్ దయానందం కు వినతి పత్రం అందజేశారు.

# గల్లీ గల్లీలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

భక్తిశ్రద్ధలతో వినాయకునికి ప్రత్యేక పూజలు



మాడ్గులపల్లి ఆగస్టు 30 (జనంసాక్షి): గణేష్ నవరాత్రి ఉత్సవాలను మాడ్గులపల్లి మండలంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. మండలంలోని 29 గ్రామపంచాయతీలు ఆవాస ప్రాంతాలలో గల్లి గల్లీలో అందంగా ముస్తాబు చేసిన మండపాలలో గణేష్ విగ్రహాలను ప్రతిష్టించి భక్తులు అత్యంత భక్తతలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఉత్సాహం కమిటీల ఆధ్వర్యంలో పలు సంస్కృతిక ఆధ్యాత్మిక కార్యక్రమాలునిర్వహిస్తున్నారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా పలు గ్రామాలలో గణేష్ విగ్రహ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మండలంలోని తోపుచర్ల గ్రామంలో శనివారం నిర్వహించిన పూజా కార్యక్రమాలలో గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ మంగ యాదగిరి- రమణ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తోపుచర్ల గ్రామం లోని 6వ వార్డులో విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో 18వ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. విగ్రహదాత బొప్పని నాగయ్య (లెక్చరర్)- సునీత , వేదాంత్ , వేదాక్షి , బొప్పని శేఖర్ - జ్యోతి ,బొప్పని శ్రవణ్ కుమార్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. తమతల్లిదండ్రులు బొప్పని వెంకటమ్మ- రాబర్ట్ జ్ఞాపకార్థం గత ఎనిమిదేళ్ళ గా గణేష్ విగ్రహాన్ని ఇప్పించిన దాతగా బొప్పని నాగయ్య కుటుంబ సభ్యులను విగ్నేశ్వర యూత్ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో విఘ్నేశ్వర యూత్ ఉత్సవ కమిటీ సభ్యులు, మంగ నాగరాజు దంపతులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీ.పీ.ఎస్ ను రద్దు చేయాలి

పెన్షన్ విద్రోహ దినం పోస్టర్ ఆవిష్కరణ : జిల్లా కార్యదర్శి గేర నరసింహ




మునుగోడు ఆగస్టు 30 (జనం సాక్షి): సిపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం ధర్నా పోస్టర్ ను ప్రధానో పాధ్యాయులు తాటి శ్రీనివాస్ తో కలిసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పలివెలలో ఆవిష్కరణ చేయడం జరిగిందనీ జిల్లా కార్యదర్శి గేర నరసింహ అన్నారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా, పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని సెప్టెంబర్1 న పెద్ద ఎత్తున ఉద్యోగులు ఉపాధ్యాయులు హాజరై ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మీ నరసయ్య,వెంకటేశ్వర్లు, విలియం రాజు, బాలరాజు, లింగమ్మ,వెంకన్న, రాఘవేందర్,మహేష్, కవిత, సావిత్రి,( పవల్లిక తదితరులు పాల్గొన్నారు.

# కోయగూడెం ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల అవస్థలు

❑ పొయ్యి కట్టెల వాడకం గ్యాస్ బండల పేరుతో బిల్లులు ❑మరుగుదొడ్లు అపరిశుభ్రంగా పట్టించుకోని వార్డెన్

❑ రెగ్యులర్ వర్కర్ల స్థానంలో కూలి వర్కర్లు ఏర్పాటు ❑ కోయగూడెం ఆశ్రమ పాఠశాలను సందర్శించిన విద్యార్థి పోరుబాట యాత్ర బృందం






**టేకులపల్లి, ఆగస్టు 30(జనంసాక్షి):** కోయగూడెం ఆశ్రమ పాఠశాల వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, పి డి యస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేతలు మునిగెల శివ ప్రశాంత్, బి.సాయికుమార్ లు డిమాండ్ చేశారు. పిడిఎస్యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న విద్యార్థి పోరు బాట యాత్ర బృందం శనివారం కోయగూడెం ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాలలోని మరుగుదొడ్లు, వంట పాత్రలు, మంచినీటి ట్యాంకులు, విద్యార్థులు పడుకునే డార్మెంట్లు, డైనింగ్ హాల్, పాఠశాల ఆవరణాన్ని పరిశీలించారు. మరుగుదొడ్లు దుర్వాసన వస్తున్నాయని, మరుగుదొడ్లలో బల్లులు చనిపోయి ఉన్నా శుభ్రం చేయించకుండా అశుభ్రంగా ఉంచ్చారని తెలిపారు. దీనిపై అధికారుల సమగ్ర విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థులకు మెనూ పాటించడంలో అవకతవకలు ఉన్నట్లుగా తెలిపారు.పాఠశాలను ఏమాత్రం శుభ్రంగా ఉంచకుండా మరుగుదొడ్లు కనీసం యాసిడితో కడగకుండా అలాగే ఉంచడంతో వచ్చే వాసనతో విద్యార్థులకు తీవ్రంగా ఇబ్బంది అవుతుందని అన్నారు. వంట రూమ్ లో డైనింగ్ హాల్లో శుభ్రత పాటించడం లేదని తెలిపారు. పాఠశాల భవనానికి కరెంట్ సప్లై మీటర్ల వద్ద వర్షం కురిసి షార్ట్ సర్క్యూట్ అవుతుందని తడవకుండా మీటర్ల వద్ద ఏమాత్రం జాగ్రత్త తీసుకోకుండా నిర్లక్ష్యంగా ఉంటున్నారని, ఈ క్రమంలో విద్యార్థులు ఎలాంటి ప్రమాదానికైనా గురయ్యే పరిస్థితి ఏర్పడినా వార్డెన్ నిర్లక్ష్యంగా వ్యవహరించడం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడడమేనని వారు అన్నారు. ఇప్పటికైనా వార్డెన్ నిర్లక్ష్యం పై అధికారులు పరిశీలన చేసి వార్డెన్ నిర్లక్ష్యంపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు విద్యార్థి పోరాట యాత్ర బృందం నాయకులు రామ్ చరణ్, అబ్దుల్ గని,విష్ణువర్ధన్, జార్జ్, శ్రావణి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ రాములు నాయక్ మరణం.. అభిమానులకు ఎప్పటికీ ఓ చేదు జ్ఞాపకం

**దేవుడిలా కొలుస్తున్న రాములు నాయక్ అభిమానులు**

**నీ రుణం తీర్చుకోలేమంటూ చేతులు జోడిస్తూ రోదన**

**రాములు నాయక్ మృతి పట్ల సంతాపం తెలిపిన ప్రముఖులు**



**దేవరకొండ, ఆగస్టు 30 (జనంసాక్షి):** మనిషి ఆయువు పోసేది భగవంతుడు అనేది ఓ నమ్మకం. ఆ నమ్మకానికి రూపం ఇచ్చిందే వైద్యుడు. అటువంటి వైద్యుడే దేవరకొండ పట్టణానికి చెందిన నేనావత్ రాములు నాయక్. శనివారం డాక్టర్ రాములు నాయక్ మరణ వార్త విని పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. తమ అభిమాన వైద్యుడు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడని, నీ రుణం తీర్చుకోలేమంటూ చేతులు జోడిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు.ఎక్కడో మారుమూల ప్రాంతంలో అతి సామాన్య గిరిజన కుటుంబంలో జన్మించి, చిన్నతనంలోనే తన తల్లిని కోల్పోయిన మొక్కవోని దీక్షతో..ఉన్నత చదువులు చదివి పేద మధ్యతరగతి ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో ఎంతో పవిత్రమైన వైద్య వృత్తిని ఎంచుకొని ఎంబిబిఎస్ లో ఉత్తీర్ణత సాధించి జనరల్ సర్జన్ గా, లాప్రోస్కోపిక్ సర్జన్ గా ప్రజలకు విశిష్టమైన వైద్య సేవలు అందిస్తూ,నియోజకవర్గంలోని కొన్ని వేల మంది ప్రాణాలను కాపాడిన ప్రాణదాత,తన చిరునవ్వుతో అందరినీ ఆప్యాయంగా పలకరించే మహోన్నత వ్యక్తి,ప్రజలందరూ ఎంతో ఆత్మీయంగా గౌరవించే ప్రాణదాత, సౌమ్యులు జిల్లా ఉత్తమ డాక్టర్ అవార్డు గ్రహీత, డాక్టర్ రాములు నాయక్ అకాల మరణం దిగ్భ్రాంతికి గురిచేసింది. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని,వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజనికం వారి భౌతికకయానికి చూడుటకు తండోపతండాలుగా వచ్చి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. చందంపేట మండలం గన్నేర్లపల్లి వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం ఉదయం అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# స్థానిక ఎన్నికల నిర్వహణపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం

**మాడ్గులపల్లి ఆగస్టు 30 (జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అధికారులకు వివిధ పార్టీల రాజకీయ నాయకులు సమన్వయంతో సహకరించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంగీతం అన్నారు. ఎన్నికల సంఘం, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి ఆదేశాల మేరకు శనివారం మాడ్గులపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సంగీత అధ్యక్షతన మండలంలోని జాతీయ,ప్రాంతీయ రాజకీయ పార్టీల మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులతో ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్ ల ఏర్పాటు పై సలహాలు సూచనలు అందించేందుకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ జాతీయ,ప్రాంతీయ రాజకీయ పార్టీల మండల పార్టీ అధ్యక్షులు,కార్యదర్శులు హాజరై మండలంలో స్థానిక-సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన సలహాలు, సూచనలు చేశారు. పోలింగ్ స్టేషన్ లు ఏర్పాటులో ఒకే కాంప్లెక్స్ పరిధిలో ఉండేలా వార్డుల వారిగా ఓటర్ల బై-ఫర్కేషణ్ లో సమతుల్యత ఉండేలా చూడాలన్నారు, ఒకే కుటుంభం ఓట్లు ఒకే వార్డు పరిదిలో ఉండేలా చూడాలని పలువురు కోరటం జరిగింది.






# మహిళలకు ఉపాధి రైతుకు భరోసా

**వైరా ఆగష్టు30న (జనంసాక్షి)** మహిళలు తమ సొంతంగా తామే సంపాదించుకొనే విధంగా వసతులు కల్పించినట్లయితే ఆర్థికంగా ఎదుగుతారని అవి వారి కుటుంబ పోషణకు మరియు కుటుంబ అవసరాలకు ఉపయోగపడతాయని పర్పుల్ డిఎన్ఏ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు చిత్తలూరు శ్రీనివాసరావు అన్నారు. స్థానికంగా జరిగిన కార్యక్రమంలో వైరా కు చెందిన ముగ్గురు మహిళలకు మూడు కుట్టుమిషన్లు వీధి వ్యాపారం చేసుకునే వైరాకు చెందిన మహిళకు తోపుడు బండి వ్యవసాయ పనులకు ఉపయోగపడే విధంగా లక్ష్మీపురం కు చెందిన బీద రైతుకు పవర్ స్ప్రేయర్ ను అందిస్తూ కష్టపడి పని చేసుకోవాలని తద్వారా మంచి భవిష్యత్తు నిర్మించుకోవచ్చు అని ఆయన అన్నారు పర్పుల్ డిఎన్ఏ ఉపాధ్యక్షులు చౌడవరపు బద్రి నారాయణ కార్యదర్శి కవిత రాణి మాట్లాడుతూ యువతకు అవకాశాలు కల్పించాలి అనే ఉద్దేశంతో ఈ సంస్థను ఏర్పాటు చేశారని విదేశాల్లో ఉన్నప్పటికిని స్వదేశంలో వారికి తన వంతు సహాయ సహకారల అందించాలని భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని గత 15 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాలు చేస్తున్నారని వారు తెలిపినారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ పెనుగొండ ఉపేంద్రరావు, ప్రధానోపాధ్యాయురాలు నాగబత్తిని స్వప్న డిఎన్ఏ సొసైటీ సభ్యులు మిట్టపల్లి భాస్కర్ బాబురావు పాల్వాయి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# సారపాకలో నర్సరీని పరిశీలించిన అసిస్టెంట్ కలెక్టర్..

**బూర్గంపహాడ్ ఆగష్టు 30 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక పల్లె ప్రకృతివనంలో ఉన్న నర్సరీని జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సౌరబశర్మ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వన నర్సరీలో మొక్కల వివరాలను పంచాయతీ కార్యదర్శి మహేష్ ను అడిగి తెలుసుకున్నారు. నర్సరీలో ఏ ఏ రకాల మొక్కలను పెంచుతున్నారు. వాటి విశిష్టత ఏమిటని ప్రశ్నించారు. మొక్కల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి పట్టణంలో అవసరమైన చోట మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించారు. ఆయన వెంట పంచాయతీ, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగినీ వేధింపు కేసులో మరొక వ్యవసాయ అధికారి సస్పెండ్..

**తుంగతుర్తి ఆగస్టు 30 (జనం సాక్షి)** మహిళా ఉద్యోగి ని వేధింపు విషయంలో శుక్రవారం తుంగతుర్తి మండల వ్యవసాయ శాఖ అధికారి బాలకృష్ణ సస్పెండ్ కాగా శనివారం నూతనకల్లు మండల వ్యవసాయ అధికారి మురళి బాబును జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేస్తున్నట్లు శనివారం ఉత్తర్వులు విడుదల చేశారు వీరిద్దరూ కలిసి తుంగతుర్తి మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండల వ్యవసాయ విస్తరణాధికారిగా పనిచేస్తున్న మహిళా ఉద్యోగిని ఆమె ఉంటున్న ఇంటి వద్దకు వెళ్లి గురువారం రాత్రి ఫోన్ లో మాట్లాడుతూ మెసేజ్లు చేస్తూ వేధింపులకు గురి చేశారని మహిళా ఉద్యోగి జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు దీంతో స్పందించిన జిల్లా కలెక్టర్ విచారణ జరిపి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు ఈ విషయంపై విచారణ నిర్వహించి వెంటనే నివేదిక సమర్పించాలని ఆయన జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు ఆదేశించారు. జిల్లాలో ఎవరైనా మహిళా ఉద్యోగుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వేధింపులకు గురిచేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# రైతులకు యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలం

## వ్యవసాయ శాఖ మంత్రి రాజీనామా చేయాలి : సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ డిమాండ్



**టేకులపల్లి, ఆగస్టు 30 (జనంసాక్షి):**
వ్యవసాయమే జీవనాధారంగా బ్రతికే రైతులకు వ్యవసాయం ముమ్మరంగా కొనసాగుతున్న తరుణంలో ఎరువులలో యూరియా ఎంతో అవసరమైనది. అలాంటి యూరియాను రైతులకు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, అందుకు బాధ్యత వహిస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తక్షణమే రాజీనామా చేయాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సేవాలాల్ సేన సమావేశం మండల అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రైతులు యూరియా లేక తీవ్రమైన కష్టాలు పడుతున్నారనీ అన్నారు. వ్యవసాయానికి సరైన సమయానికి సకాలంలో యూరియా అందక, తెలంగాణ రైతులు ఆవేదన చెందుతున్నారనీ,ఇది సాధారణ సమస్య కాదని, రైతుల భవిష్యత్తును, వ్యవసాయాన్ని నాశనం చేసే పరిస్థితి లాగా ఉన్నదని అన్నారు. రైతులు యూరియా కోసం గడపగడప తిరుగుతూ, ఎరువుల దుకాణాల ముందు క్యూల్లో గంటల కొద్దీ వేచి ఉండే పరిస్థితి నెలకొనడం ప్రభుత్వానికి సిగ్గుచేటు అని, కానీ వ్యవసాయ శాఖ మంత్రి మాత్రం ఈ సమస్యను సీరియస్‌గా తీసు కోకుండా, నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని విమర్శిం చారు. రైతుకు న్యాయం జరగకపోతే, వ్యవసా య మంత్రిగా ఉండటానికి ఆయనకు నైతిక అర్హత లేదని, తక్షణమే రాజీనామా చేయాలని అన్నారు. లేకుంటే ఈ రైతు వ్యతిరేక ప్రభుత్వం పై మా పోరాటం తీవ్రంగా కొనసాగుతుందనీ హెచ్చరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మట్టిలోంచి మొదలై, రాష్ట్ర వ్యాప్తంగా మా ఉద్యమం అగ్ని రగలించ బోతుందనీ అన్నారు. ఇకనైనా ప్రభుత్వం మేల్కొని యూరియా అందించాలని, లేనియెడల రైతు నినాదాలు రోడ్డు మీద మార్మోగుతాయినీ హెచ్చరించారు. సేవాలాల్ సేన రైతుల పక్షాన చివరి వరకు పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, జిల్లా కార్యదర్శి బాదావత్ సురేష్ నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి జరుపుల లాలు నాయక్, లక్ష్మీపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

## రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి : ఐఎఫ్టియు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ డిమాండ్



**టేకులపల్లి, ఆగస్టు 30(జనంసాక్షి):**
గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ తో పాటు పలు సమస్యలపై సెప్టెంబర్ 7న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన్ భవనంలో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ, మున్సిపల్ వర్కర్ యూనియన్( ఐ ఎఫ్ టి యు) టేకులపల్లి మండల కమిటీ పిలుపునిచ్చారు. శనివారం మండల అధ్యక్షులు మూడు బిచ్చు అధ్యక్షతన టేకులపల్లి మండల కేంద్రంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్ష,కార్యదర్శులు మూడు బిచ్చు, ఈసం మహేష్ లు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులు గ్రామ పంచాయతీలను శుభ్రపరుస్తూ గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతూ అనేక ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారని అన్నారు. పోద్దస్తమానం గ్రామ పంచాయతీలో విధులను నిర్వహిస్తూ చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ భారం అవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ జరుగు సదస్సును గ్రామ పంచాయతీ కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొనీ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి డి ప్రసాదు నాయకులు కనకాల అన్నాజీ,కత్తుల ఎర్రయ్య, మాలోతు తార్య,జినకా ప్రసాద్,దుర్గ, రాజేశ్వరి, బాబు,అన్నాజీ, సంపత్, మాడే వెంకటేశ్వర్లు, జంపన్న, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత..

ఖమ్మం రూరల్, ఆగష్టు 30:(జనం సాక్షి)
మున్సిపాలిటీ పరిధిలో జూలై 16 నుంచి ఆగస్టు 29 మధ్య మరణించిన 46 కుటుంబాలకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబానికి రూ.10 వేల చొప్పున శనివారం ఆర్థిక సాయం అందజేశారు. జలగం నగర్, గుర్రాలపాడు, వెంకటగిరి, గుదిమళ్ళ, తెల్దారుపల్లి, మద్దులపల్లి, బారుగూడెం, ఏదులాపురం, రెడ్డిపల్లి, రాజీవ్ గృహకల్ప, టీఎన్జీవోస్ కాలనీ, ఇందిరమ్మకాలనీ, పెద్దతండా, నాయుడుపేట, ముత్తగూడెం ప్రాంతాల్లోని కుటుంబాలకు ఈ సహాయం చేరింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తమ్మినేని నవీన్, అంబటి సుబ్బారావు,భూక్య సురేష్ నాయక్, వెంపటి రవి, అజ్మీర అశోక్, వెంకటనారాయణ, కార్యకర్తలు, మంత్రి పొంగులేటి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దివ్యాంగ చిన్నారులకు ఉపకరణాల పంపిణీ సద్వినియోగం చేసుకోండి

**టేకులపల్లి, ఆగస్టు 30 (జనంసాక్షి):**
కొత్తగూడెంలో ఆలింకో ఆధ్వర్యంలో జరిగే దివ్యాంగ అసెస్మెంట్ శిబిరాన్ని 18 ఏళ్ల లోపు చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ అజ్మీర జగన్ కోరారు. సెప్టెంబర్ ఒకటవ తారీఖున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ఆనందఖని జడ్పీహెచ్ఎస్ తెలంగాణ స్కూల్లో జరిగే దివ్యాంగ చిన్నారుల ఉపకారణాల పంపిణీకి సంబంధించిన ఎస్సెస్మెంట్ క్యాంపుని మండలంలోని 18 సంవత్సరాల లోపు దివ్యాంగ చిన్నారులందరు సద్వినియోగం చేసుకోవాలని, ఎంఈఓ అజ్మీర జగన్ ఒక కార్యక్రమంలో కోరారు. గత సంవత్సరం సుమారు 20 మంది చిన్నారులకు మండలంలో ఉపకరణాల పంపిణీ చేశామని, ఈ ఏడాది కూడా ఈ క్యాంపు హాజరైన వారికి అవసరమైనటువంటి ఉపకరణాలు అందిస్తారు. ప్రతి ఒక్కరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని, మిగతా వివరాల కోసం 9989724092, 9177794478 నంబర్లని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండల ప్రత్యేక విద్య ఉపాధ్యాయులు జె.రవీందర్ బాబు, జి.నీరజ, రంజితలు పాల్గొన్నారు.



# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హెల్ప్ ప్రోగ్రాం

**బోనకల్ ,ఆగస్టు 30 (జనంసాక్షి):**
స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఇన్చార్జ్ ప్రిన్సిపల్ జోనతాన్ బాబు అధ్యక్షతన హెల్ప్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఖమ్మం డిస్టిక్ హెల్ప్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కరుణాకర్ ముఖ్యఅతిథిగా వచ్చి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు తమ యొక్క గోల్ ను నిర్ధారించుకోవాలని దానికి అనుగుణంగా కష్టపడి క్రమశిక్షణతో రీచ్ కావాలని గోల్ కూడా చిన్న గోల్ నుంచి పెద్ద గోల్ కి వెళ్లే విధంగా దృఢ సంకల్పంతో తయారీ కావాలని తెలియజేశారు. హరితహారం లో భాగంగా కళాశాలలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పి ఓ అంతోటి.తిరుపతి రావు, లైబ్రరీయన్ మోహన్ అధ్యాపకులు రాజేంద్ర కుమార్, లక్ష్మీకాంత, పద్మావతి, రామకృష్ణ, రాజేందర్, ప్రేమ్ కుమార్ రెడ్డి,ఎ యు ఎం కృష్ణ, ఆఫీస్ సిబ్బంది మదర్, జస్వంత్, బుజ్జమ్మ, అరుణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# వైరా సొసైటికి యూరియా సరఫరా లేక 15 రోజులు

## తక్షణమే యూరియా అందించాలి

## రైతులు ఆందోళన తెలంగాణ రైతు సంఘం

వైరాఆగష్టు 30న (జనంసాక్షి)
వైరా విశాల పరపతి సంఘం కు యూరియా సరఫరా లేక 15 రోజులు అవుతుంది అని వెంటనే రైతులకు అవసరమైన యూరియా సకాలంలో అందించాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు డిమాండ్ చేశారు. యూరియా రైతులకు వెంటనే సరఫరా చేయాలి అని కోరుతూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రైతులు నిరసన వ్యక్తం చేశారు. వైరా మండల వ్యవసాయ అధికారి మాయన్ మంజు ఖాన్, సొసైటీ సిఈఓ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో 18000 ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు అయిందని , పది వేల ఎకరాల్లో పత్తి పంట ఉందని పత్తి కాపు దశలో ఉండటం మరియు వరి పొలాలకు కలుపు మందులు వినియోగం వల్ల ఎర్రబారింది అని ఈ సమయం లో యూరియా వినియోగం ఎక్కువ ఉంటుందని రైతులకు అవసరమైన మేరకు యూరియా సరఫరా చేయాలి అని డిమాండ్ చేశారు. వైరా మండలం లో రైతులకు అవసరమైన యూరియా సకాలంలో సరఫరా చేయకపోతే రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం అని అన్నారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, తోట నాగేశ్వరరావు,పైడిపల్లి సాంబశివరావు, బెజవాడ వీరభద్రం సంక్రాంతి నర్సయ్య, హరి వెంకటేశ్వరరావు, కొండూరు సత్యనారాయణ,కామినేని రవి, అమరనేని వెంకటేశ్వరరావు, వెంపటి రాజా, పల్లె బోయిన కృష్ణ, అమరనేని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యల నివారణ సామాజిక బాధ్యత

- భారత్ బలవన్మరణాల బలిపీఠం కాకుడదు
- ఆత్మహత్య నివారణకమిటీ చైర్మన్ డాక్టర్ పరికిపండ్ల



కారేపల్లి, అగష్టు30(జనంసాక్షి) : జీవితలంలో విజయం, వైఫల్యాలు సహజమని, విజయానికి పొంగిపోయి, వైఫల్యాలకు కృంగిపోవద్దని ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్ పిరికిపండ్ల అశోక్, కారేపల్లి ఎస్సై బైరు గోపి లు అన్నారు. శనివారం కారేపల్లిలో ఆత్మహత్య నివారణ కమిటీ ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఈసదస్సు వారు మాట్లాడుతూ ఆత్మహత్యల నివారణ సామాజిక బాధ్యత అని, సమస్యలతో కృంగిపోతున్న వ్యక్తులకు ధైర్యం కల్పించాలని కోరారు. తనకి ఎవరూ లేరనే, అగాధాన్ని పూడ్చే ప్రయత్నంతో భరోసా నింపాలన్నారు. కష్టాల్లో ఉన్న వ్యక్తి తనకు అన్ని దారులు మూసుకుపోయాయనే ఆలోచనతో ఆత్మహత్య ప్రయత్నం చేస్తారన్నారు. ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ గత ఇరవై ఏండ్లుగా ఆత్మహత్యల నివారణకు కఋషి చేస్తూ ఇప్పటివరకు 28 మంది జీవితాలను కాపాడటం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఆత్మహత్య నివారణ మార్గాలు, జీవిత సంఘర్షణ, ఆధ్యాత్మిక పరిష్కార మార్గాలు, యోగా వంటి అంశాలపై వివరించారు. అనంతరం ఆత్మహత్యలపై రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించి, ఆత్మహత్యలు చేసుకోబోమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటరెడ్డి లతోపాటు, సామాజికవేత్తలు కందగట్ల వెంకన్న, గోపిశెట్టి సత్యనారాయణ, భూక్య అబ్దుల్ కలాం తదితరులు పాల్గొన్నారు.



## ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య



కారేపల్లి, అగష్టు 30 (జనంసాక్షి) : ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కారేపల్లి మండలం కారేపల్లి క్రాస్‌రోడ్(రామలింగాపురం)లో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... కారేపల్లి క్రాస్ రోడ్ కు చెందిన షేక్ గోర్ పాషా ఏనాని(30)కి తల్లాడ మండలం కలకోడిమ గ్రామానికి చెందిన అనూషతో నాలుగేళ్ల కిందట వివాహమైంది. వీరికి 15 నెలల బాలుడు ఉన్నాడు. గత కొంతకాలంగా భార్య భర్తల మధ్య మనస్పర్ధలు ఏర్పడడంతో అనూష పుట్టింటికి వెళ్ళింది. దీంతో మానస్థాపం, మనోవేదనకు గురైన గోర్ పాషా శనివారం తెల్లవారుజామున వంటింట్లో ఫ్యాన్ ఉక్కుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మఋతుని తండ్రి జానీమియా ఫిర్యాదుతో కారేపల్లి ఎస్సై బైరు గోపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## ఏఎన్ఎంలకు ఎన్సీడీ ఆన్‌లైన్ విధులు వద్దు

వైద్యాధికారికి ఏఎన్ఎంల వినతి

కారేపల్లి, అగష్టు 30 (జనంసాక్షి) : ఏఎన్ఎంలకు అక్రమిత వ్యాధులకు సంబంధించి ఆన్‌లైన్ పనులతో పని ఒత్తిడి పెరిగిందని దాని నుండి ఏఎన్ఎంలకు మినహాయింపు ఇవ్వాలని కోరుతూ శనివారం కారేపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ బీ.సురేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఏఎన్ఎం లు మాట్లాడుతూ అసంక్రమిత వ్యాధుల నిర్ధారన ప్రక్రియలో ఏఎన్ఎంలు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి అఫ్‌లైన్‌లో రిపోర్టులు తయారు చేయాలని ఉన్నతాధికారులు సూచించారని, కాని ఇప్పుడు ఆన్‌లైన్ ఎంట్రీ చేయాలని ఆదేశిస్తుండటంతో ఏఎన్ఎంలకు పని ఒత్తిడి పెరిగి మానసిక రుగ్మతలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రసాయిలో వైద్య సేవలు అందిస్తూ ఆన్‌లైన్ పనులు చేయలేక పోతున్నామన్నారు. రోజుకు 12 గంటలు పని చేస్తూ ఒత్తిడికి గురవుతున్నట్లు తెలిపారు. వెంటనే ఎఎన్ఎంలకు ఆన్‌లైన్ పనుల నుండి మినహాయింపుఇవ్వాలనికోరారు. ఈకార్యక్రమంలో కారేపల్లి మండలం ఏఎన్ఎం లు పాల్గొన్నారు.

## నిరంతర పోరాట వాది సీఐటీయు నేత నర్సింహరావు

### ఘనంగా పదవీ విరమణ కార్యక్రమం

కారేపల్లి,అగష్టు30(జనంసాక్షి) : స్టీల్ ప్లాంట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్(సీఐటీయు) డోలమైట్ మైన్స్ ప్రధాన కార్యదర్శి గా కార్మిక సమస్యలపై గుంపెనపల్లి నర్సింహరావు నిరంతర పోరాటాలు నెరిపారని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు. శనివారం మాధారం టౌన్ షిప్‌లో నర్సింహరావు పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గుంపెనపల్లి నర్సింహరావు-సరస్వతి దంపతులను సీపీఐ(ఎం), సీఐటీయు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) నేత నాగేశ్వరరావు మాట్లాడుతూ గుంపెనపల్లి నర్సింహరావు మైన్స్‌లో కార్మిక నేతగా పనిచేస్తూ ప్రజా సమస్యలపై సైతం పోరాడారన్నారు. ఆయనకు ఉద్యోగ విరమణ తప్ప ఉద్యమానికి విరమణ లేదన్నారు. భవిష్యత్తు ప్రభుత్వం రంగ సంస్థలను మోడీ ప్రైవేట్ పరం చేయకుండా చేపట్టబోయే ఆందోళన పోరాట కార్యక్రమంలో నరసింహారావు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈకార్యక్రమంలో సీఐటీయు సింగరేణిమండల కన్వీనర్ నరేంద్ర, గుర్రం వెంకటేశ్వర్లు, నాయకులు వజ్జా రామారావు, తుమ్మోజు రామ్మూర్తి, పొట్లకాయల రమేష్, పాపిన్ని నాగేశ్వరరావు, తేజావత్ రాందాస్, ఏసు తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులు మొక్కలు నాటి సంరక్షించాలి..

- కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి.. శ్రీ స్కూల్ పాఠశాలలో హరితహారం..

కోదాడ, ఆగష్టు 30 (జనంసాక్షి): విద్యార్థులు మొక్కలు నాటాడంతో పాటు వాటిని సంరక్షించాలని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి అన్నారు. శనివారం శ్రీ స్కూల్ పాఠశాల ఆవరణ లో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు వృక్షాలే ప్రదానం అన్నారు. భవిష్యత్ తరాలకు మంచి వాతావరణం మొక్కల ద్వారానే సాధ్యం అవుతుందన్నారు. కాలుష్య నివారణకు ప్రతి విద్యార్థి కృషి చేయాలన్నారు. విద్యార్థులు తమ ప్రతి పుట్టిన రోజు కు మొక్కలు నాటాలన్నారు. మొక్కలే బహుమతులుగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో, సీఈఓ చిలక రమేష్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ప్రధానోపాధ్యాయులు విధి నిర్వహణలో బాధ్యత కు నుంచి పనిచేశారు

### అధ్యాపకులకు ఆదర్శం నోడల్ అధికారి రమణి

భువనగిరి,ఆగష్టు 30 (జనంసాక్షి) సి ఎస్ ఎన్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డి పాపిరెడ్డి తన విధి నిర్వహణలో బాధ్యతకు మించి పనిచేసే ప్రతి ఒక్కరి ప్రశంస పొందారని ఇంటర్మీడి యట్ నోడల్ అధికారి రమణి తెలిపారు. భువనగిరి పట్టణంలోని సి ఎస్ ఎన్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ డాక్టర్ పాపిరెడ్డి పదవీ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. నిర్దిష్టమైన నిర్ణయాలతో ముక్కు సూటిగా వెళ్లే పాపి రెడ్డి కళాశాలకు సరైన సమయంలో రావడం జరుగుతుందన్నారు. అన్ని సబ్జెక్టులలో బోధించే శక్తిపరుడని కొనియాడారు. అధ్యాపకులకు ఆయన ఆదర్శంగా ఉన్నారని తెలిపారు. ఎదుటివారిని గౌరవించడంలో ఆయనకు ఆయనే సాటి అని తెలిపారు. విద్యార్థుల సంఖ్యను పెంచి జిల్లాలో కళాశాలను అగ్ర భాగాన పెట్టాడని కొనియాడారు. ప్రిన్సిపల్ పాపిరెడ్డి మాట్లాడుతూ కళాశాలలోని విద్యార్థులు అధ్యాపక బృందం పూర్తి సహకరించారని తెలిపారు నేను ఈ స్థాయికి రావడానికి కారణమైన తల్లిదండ్రులకు, స్నేహి తు లకు, కుటుంబ సభ్యులకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. పేద వ్యవసాయ కుటుంబంలో పుట్టిన తను ఉన్నత చదువు కోసం కృషి చేశానని తెలిపారు విద్యార్థు లు సమాజంలో ఉంటున్న చెడు వ్యసనాలను వదిలి ఉన్నత లక్షల వైపు ప్రయాణించినప్పుడే సార్థకత లభిస్తుంది అన్నారు. బోధనతోపాటు విద్యార్థులలో క్రమశిక్షణ ఉండేటట్లు చేశారన్నారు అవసరమైతే తనే వాటర్ ట్యాంక్ లోకి దిగి పారిశుద్ధ్యం చేసేవాడని కొనియా డారు. పలువురు కళాశాల యూనియన్ నాయ కులు మాట్లాడుతూ కళాశాల ప్రాంగణాన్ని అన్యా క్రాంతం కాకుండా చూసుకున్న వ్యక్తి అని పలు అంశా లను తెలిపారు. కళాశాల అభివృద్ధి కమిటీ కోకన్వీనర్ కొలుపుల వివేకానంద మాట్లాడుతూ కళాశాల అభివృద్ధి కమిటీకి పూర్తి సహాయ సహకారాలు అందించి కళాశాల అభివృద్ధికి కృషి చేశారన్నారు ప్రైవేట్ కళాశాల కన్నా ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులను చాలా ప్రోత్సహించే వారిని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు పాటలు కవితలు పలువురిని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో జిజెఎల్ఎ రాష్ట్ర అధ్యక్షుడు డా.మధుసూధన్‌రెడ్డి, మున్సిపల్ అసోషియేషన్ ప్రిన్సిపల్ అసోషియేషన్ ప్రెసిడెంట్ క్రిష్టఫర్ వెంకటేశ్వర్లు, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు అతికం లక్ష్మీ నారాయణ, హమీద్, ప్రధానోపాధ్యాయులు వెంకటే శ్వర్లు, రాజన్న, సురేష్ రెడ్డి, ప్రభాజస్టిన్, లక్ష్మీకాంత్, జగదీష్, ఎఫ్ఏసీ ప్రిన్సిపాల్ క.కరుణాకర్ రెడ్డి, లెక్చరర్స్ రాధిక, అలివేలుమంగ, శృతి, సుమన్, భవాని, నరసింహయ్య పాల్గొని ఆయన సేవలను కొనియాడారు.



## రామన్నపేట మండల వ్యాప్త ప్రజా సమస్యలపై

# అధికార యంత్రాంగం దృష్టి కేంద్రీకరించాలి

**ప్రజా సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు మహాధర్నా : సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్**



రామన్నపేట, ఆగస్టు 30 (జనంసాక్షి): రామన్నపేట మండల వ్యాప్తంగా అపరిష్కృతంగా పేరుకుపోయిన ప్రజా సమస్యల్ని వెంటనే పరిష్కరించి ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో ఇటీవల పోరు యాత్ర పేరుతో గ్రామాల్లో సర్వే నిర్వహించి గ్రామపంచాయతీ కార్యాలయాల ముందు ఆందోళన నిర్వహించి అనంతరం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు మండల వ్యాప్తంగా ప్రజలతో సమీకరణ చేసి మహా ధర్నా చేపట్టారు. అనంతరం తహసీల్దార్ లాల్ బహదూర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జహంగీర్ హాజరై మాట్లాడుతూ.. పాలకుల చిన్న చూపుకు, ప్రభుత్వ అధికార యంత్రాంగం నిర్లక్ష్యానికి రామన్నపేట నిలువెత్తు నిదర్శనం అని అన్నారు. గత కాలం నుండి దీర్ఘకాలికంగా అనేక సమస్యలు పేరుకుపోయినా ఏ ఒక్కటి పరిష్కారం చేయడం లేదని, గ్రామాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న పాలకులు పెడ చెవిన పెట్టడం సరికాదని అన్నారు. మండలంలో అన్ని గ్రామాల్లో ప్రధాన రోడ్లు ధ్వంసమై అస్తవ్యస్తంగా మారి ప్రయాణాలు నరక కూపంగా మారుతున్నాయని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకలుగా మారుస్తామని హామీ తప్ప అమలయింది లేదన్నారు. జిల్లా కలెక్టర్ పర్యవేక్షణ ప్రచార ఆర్భాటంగా మిగిలిపోయింది తప్ప పరిష్కారం చూపలేదని అన్నారు. మండలంలో ఏ ఒక్క గ్రామానికి బస్సు సౌకర్యం లేదని బస్సులో రాక విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని వాపోయారు. గత ఐదు సంవత్సరాల నుండి ఏ ఒక్కరికి నూతన పెన్షన్ అందలేదని అనేకమంది పెన్షన్ అందక ఎదురుచూస్తున్నారని, అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ధర్మారెడ్డి పల్లి, పిలాయిపల్లి కాలువలో భూములు కోల్పోయిన రైతులకు ఇప్పటికీ నష్టపరిహారం అందలేదని వెంటనే వారిని గుర్తించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి పంట సంరక్షణ పై అవగాహన కల్పించాలని అన్నారు. రామన్నపేట ను నియోజకవర్గంగా పునర్నిర్మించాలని, డివిజనల్ స్థాయి ప్రభుత్వ ఆఫీసులు తరలిపోకుండా చూడాలని అన్నారు. మండలంలో అనేక గ్రామాల్లో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన దరఖాస్తులు తీసుకోవడం పక్కకు పెట్టడమే అవుతుంది తప్ప పరిష్కారానికి అధికార యంత్రాంగం చొరవ చూపడం లేదని, ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వివరిస్తున్న అధికారుల తీరు సరైన కాదని వెంటనే ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో గ్రామాల్లో ప్రజల్ని సమీకరించి మండల కేంద్రంలో మరో మహా పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బల్గురి అంజయ్య,వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి, బోయిని ఆనంద్, కందుల హనుమంతు, జంపాల అండాలు, మండల కమిటీ సభ్యులు మీర్ ఖాజా అలీ, గన్నెబోయిన విజయభాస్కర్, భావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్, గొరిగే సోములు, ఎండి రషీద్, వేముల సైదులు, బొడిగె రజిత, తొలుపునూరి శ్రీనివాస్, ఆవనగంటి నగేష్, మేడి గణేష్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటపాక శివకుమార్, శాఖ కార్యదర్శులు మునికుంట్ల లెనిన్,తాళ్లపల్లి జితేందర్,గోగు లింగస్వామి, కూనూరు మల్లేశం, గంగాదేవి మల్లేశం, పావిరాల మత్స్యగిరి, కొమ్ము అంజమ్మ, జోగుల ధనలక్ష్మి, గంటపాక శ్రీకృష్ణ, పాశం రాంరెడ్డి, ఆముద ఆంజనేయులు, గుండాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు మండల స్థానిక సమస్యలపై వినతి పత్రం అందజేసిన భాజపా నాయకులు

**భారతీయ జనతా పార్టీ మునుగోడు మండల అధ్యక్షుడు పెంబల్ల జానయ్య**



**మునుగోడు ఆగస్టు 30 (జనంసాక్షి):** మునుగోడు మండల వ్యాప్తంగా స్థానిక సమస్యలపై భాజపా మండల అధ్యక్షుడు పెంబల్ల జానయ్య ఆధ్వర్యంలో మండల నాయకులతో కలిసి రెవెన్యూ అధికారి నేలపట్ల నరేష్ కి వినతి పత్రం అందజేశారు.మండల పరిధిలో సమస్యలు కుప్పలు కుప్పలుగా ఉన్నాయని వాటిని పరిష్కరించడంలో ప్రభుత్వ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని, గ్రామాలకు లింకు రోడ్లు లేవని,గ్రామాలలో మురికి కాలువలు ఉండడం వలన దోమలు కుట్టడం వల్ల ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయాలని మునుగోడు మండల కేంద్రంలో 30 పడకల ప్రభుత్వ వైద్యశాలను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల,డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు విద్యను అందించాలని కోరారు. పట్టణ కేంద్రంలో ఉన్న వైన్స్ షాపులను ఊరు బయటకు తరలించాలని రైతులకు రెండు లక్షల రుణమాఫీ పూర్తిగా అమలు చేయాలంని పెళ్లయిన ప్రతి ఆడబిడ్డకు కళ్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం, అందజేయాలని అర్హులైన ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇవ్వాలని, అర్హులైన పేదవారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని,ప్రతి రైతుకు సకాలంలో ఎరువు బస్తాలు యూరియా266 రూపాయలకే అందించాలని,నకిలీ రసాయన మందులను అరికట్టాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను పూర్తిగా అమలు చేయకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మునుగోడు మండల ఇంచార్జ్ కాసాల జనార్దన్ రెడ్డి,రాష్ట్ర,జిల్లా,మండల నాయకులు,బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి..

**కోదాడ, ఆగస్టు 30( జనంసాక్షి):** భారత కార్మిక సంఘాల సమైక్య ఆధ్వర్యంలో, సెప్టెంబర్ 7న హైదరాబాదులో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని, సదస్సు పోస్టర్లు కోదాడ లాల్ బంగ్లాలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఇండియన్ ఫెడరేషన్ ట్రేడ్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి వి .నరసింహారావు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాలలో అనేక మంది కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు పనిచేస్తున్నారని వీరి జీవన ప్రమాణాలకు తగినట్లు ఆదాయం లేదని అన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వారిని పర్మినెంట్ చేయాలని స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి పర్మినెంట్ చేసి కనీస వేతనాలు అమలు చేయాలని అన్నారు. కనీస వేతనం 26 వేలుగా నిర్ణయించి అమలు చేయాలని, సీలింగ్ విధానాన్ని ఎత్తివేయాలని, ఉద్యోగ భద్రత పని స్థలాల్లో రక్షణ కల్పించాలని, ఎనిమిది గంటల పని దినాన్ని పరిరక్షించాలని తదితర అనేక అంశాలను చర్చిస్తూ సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఈ సదస్సులో అన్ని రంగాలకు సంబంధించిన కార్మిక సోదరులు పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, పోకల మైసయ్య, విజయ్, వీరబాబు, రవితేజ, కొండయ్య, నరసింహారావు,సురేష్, ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్వాకంతో ఓటర్ల జాబితాలో అవకతవకులు..సి పి ఐ (ఎంఎల్)

**ఆదివాసి ఓట్లను ముక్కలుగా చేసిన అధికారులు..**

**పెనుబల్లి, ఆగస్ట్ 30(జనంసాక్షి)** పెనుబల్లి మండలం చౌడవరం ( కే. డబ్ల్యూ) గ్రామపంచాయతీ ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని సిపిఐ ( ఎం.ఎల్ ) మాస్ లైన్ జిల్లా నాయకులు బీరెల్లి లాజరు ఆరోపించారు. ఒకే దగ్గర వరుస క్రమంలో నివాసం ఉంటున్న 45 మంది ఆదివాసి ఓటర్లను విభజన చేసి రెండు వార్డుల్లో వచ్చే విధంగా ఓటర్ల జాబితాను తయారు చేశారని విమర్శించారు. ఐదవ వార్డు సీరియల్ నెంబర్ 324 నుంచి ప్రారంభమైంది. సీరియల్ నెంబర్ 324 నుంచి 348 వరకు 23 ఓటర్లను ఉంచి మధ్యలో వేరే దగ్గర నివాసం ఉంటున్న 58 మందిని చేర్చారు. మిగిలిన 22 మందిని సీరియల్ నెంబర్ 406 నుంచి 427 గా ఉంచి ఆరవ వార్డులో వచ్చే విధంగా మార్పిడి చేశారని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాను తయారు చేయడంలో అధికారులు కావాలనే ఎన్నికల నియమాలను ఉల్లంఘించారని ఆరోపించారు. ఒకే వార్డులో రావలసిన వీరి పేర్లను రెండు వార్డుల్లో విభజన చేసి వారి ఐక్యతకు భంగం కలిగించారు. ఇది అధికారులు ఉద్దేశపూర్వకంగా చేసిన తప్పుగా కనిపిస్తుందని విమర్శించారు. తక్షణం జరిగిన పొరపాట్లను సవరించాలని డిమాండ్ చేశారు. శనివారం మండల పరిషత్ అభివృద్ధి అధికారికి తమని ఒకే వరుస క్రమంలో ఒకే వార్డులో వచ్చే విధంగా సవవరించాలని ఆదివాసి యువకులు కర్తం అడమా,పండో సురేష్ లు ఫిర్యాదు చేశారు.

## ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన గిరిజన మహిళ



**ఆళ్లపల్లి మండలం ఆగస్టు 30 (జనం సాక్షి) :** మండల పరిధిలోని పెద్ద వెంకటాపురం గ్రామానికి చెందిన ముక్కటి చుక్కమ్మ వయసు(45) భర్త బొజ్జయ్య గిరిజన మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్యానికి పాల్పడగా చూసిన వారి కుటుంబ సభ్యులు వెంటనే ఆళ్లపల్లి ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్ సంఘమిత్ర ఆధ్వర్యంలో చికిత్స అందించి మెరుగైన వైద్యం కొరకు కొత్తగూడెం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి ప్రిఫర్ చేశామని డాక్టర్ సంఘమిత్ర తెలిపారు.

# సమాజ స్నేహితులు.. జర్నలిస్టులు..

### భువనగిరిలో జరిగిన ఎం జే ఎఫ్ జిల్లా నూతన కార్యవర్గ, ప్రమాణ స్వీకార సభలో..

### మైనారిటీ జర్నలిస్ట్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు.సయ్యద్ యూసుఫ్ బాబు




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 25 (జనం సాక్షి):
సమాజ స్నేహితులు జర్నలిస్టులు అని మైనారిటీ జర్నలిస్ట్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ యూసుఫ్ బాబు అన్నారు. సోమవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని ముస్లిం షాదీఖానలో జరిగిన ఎం.జే.ఎఫ్ జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మరియు సన్మాన కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజంలో పెరిగిపోతున్న అవినీతి, అక్రమాలను, తగ్గిపోతున్న మానవత విలువలను, సామాజిక రుగ్మతులను, జర్నలిస్టులు,తమ కలాలతో వాస్తవాలను, నిర్భయంగా రాసి,ప్రజల గుండెల్లో నిలిచి పోవాలన్నారు. అసమానతలు రూపు మాపడానికి, సమాజంలో జరుగుతున్న అక్రమాలను, వైద్యుని వలె శస్త్ర చికిత్సా చేసి,ప్రజల్లో చైతన్యం తీసుకు రావాలన్నారు.మంచి కథనాలు రాసే జర్నలిస్టులకు, ప్రజల్లో ఎల్లప్పుడు గౌరవం ఉంటుందన్నారు.దేశ సమైక్యత,సమగ్రతలకు భంగం కలుగకుండా, ప్రజల్లో జాతీయతా భావాలను పెంపో%శీ%దించే విధంగా మన కథనాలు ఉండాలన్నారు..ప్రముఖ న్యాయవాది, ఏ జీ పీ, ఎం.ఏ.రహీం మాట్లాడుతూ మంచి వార్తలు రాసే జర్నలిస్టులు ప్రజల గుండెల్లో నిలిచి పోతారన్నారు. జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారదులుగా నిలువాలన్నారు.వాస్తవాలను వక్రీకరించకుండా, నిజాయితీ గా వార్తలను రాయాలన్నారు.ఎం.జే. ఎఫ్ ప్రజలను చైతన్యం చేసే, గొప్ప సంఘం గా ఎదగాలన్నారు.ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడుగా ఎండీ సుజా ఉద్దీన్ ను, ప్రధాన కార్యదర్శిగా ఎండీ ఇష్టియక్, కోశాధికారి బైరపాక సిరీల్ మరియు ఇతర కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో ఎం.జె.ఎఫ్ గౌరవ సలహాదారులు అఖిల్ పాషా,ఇబ్రహీం బియబాని, గౌరవాధ్యక్షులు డాక్టర్ శేక్ హమీద్ పాష, ఉపాధ్యక్షులుగా ఎండి షాబుద్దీన్, చినబత్తిని మత్యాస్, ఎండీ షరీఫ్,ఎండీ ఖుర్షీద్, ఎండీ అంజాద్,ఎండి తకిఉద్దీన్ నియమించారు, అదేవిధంగా ఆర్గనైజింగ్ సెక్రటరీగా షానూరు బాబా, సహాయ కార్యదర్శులుగా, రెహమాన్,షేక్ రషీద్, బురహన్, నియమించారు,కార్యవర్గ సభ్యులుగా,సైమన్ ఉస్మాన్, పాషా, ఫెరోజ్, ఖదీర్, ప్రచార కార్యదర్శిగా జాకీర్ నియమించారు, ఈ కార్యక్రమంలో వెంకటయ్య, ఆంధ్రయ, ఇంతియాజ్,ఆఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.



## భజరంగ్ వ్యాయామశాల గణపతి మండపంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ముఖ్య అతిధి గా పట్టణ సి ఐ రమేష్

**భువనగిరి, ఆగష్టు 30(జనంసాక్షి)**
భువనగిరి పట్టణంలోని గంజ్ భజరంగ్ వ్యాయామశాల గణపతి మండపంలో అన్నదాన కార్యక్రమాన్ని పట్టణ సీఐ రమేష్ అన్న ప్రసాద వితరణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తోట శ్రీధర్,గోరింకల శివశంకర్ ,సరగడ కరుణ్ ,రంగ ప్రవీణ్, సరగడ అమర్,ముచ్చల సాయికిరణ్,సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, రాము, ప్రకాష్, వెంకటేష్, ఎల్లారెడ్డి, యూత్ సభ్యుల తదితరులు పాల్గొన్నారు.

## లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలి

**దమ్మపేట ఆగస్టు 30 (జనంసాక్షి):**
ఆదివాసి సంక్షేమ పరిషత్ చట్టబద్ధతలేని లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగిస్తేనే ఆదివాసులకు న్యాయం జరుగుతుందని లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ తో గత 15 సంవత్సరాల కాలం నుండి ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఉద్యమిస్తూనే ఉన్నాం అని అయినప్పటికీ ఈ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు అని సుప్రీంకోర్టు ద్వారా న్యాయం జరిగి లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగిస్తేనే ఆదివాసి విద్యార్థులకు భవిష్యత్తు ఉంటుందని ఆదివాసి సంక్షేమ పరిషత్ మలిదశ ఉద్యమానికి శ్రీకారం చుట్టిందని ఆదివాసి విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమించాలని ఆదివాసి రాజకీయ ప్రజాప్రతినిధులు పూర్తి మద్దతు ప్రకటించి తమ భుజాలపై ఉద్యమాన్ని నడిపించాలని కోరుతూ ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కోశాధికారి కొర్సా వెంకటేష్ దొర పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ జాతీయ నాయకులు తెల్లం రామారావు దొర,గడ్డం వెంకటేష్,కుంజ చిన్నబాబు, కుర్సం చిన్నరాజు పాల్గొన్నారు.



## ఓటర్ల జాబితా పై వివరణ

### మునుగోడు ఎంపీడీవో యుగంధర్ రెడ్డి

**మునుగోడు ఆగస్టు 30(జనం సాక్షి):**
మునుగోడు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలకు సంబంధించిన ఓటర్ల జాబితా పై గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల అధ్యక్ష కార్యదర్శుల తో సమావేశం నిర్వహించిన ఎంపీడీవో జి యుగంధర్ రెడ్డి.ఓటర్ల తొలగింపులకు,చేర్పులకు మార్పు ఇప్పటికీ ఆ ప్రక్రియ కాదు ఇది నిరంతర ప్రక్రియ అని వివరించిన ఎంపీడీవో.
అభ్యంతరాల ఆక్షేపనకు అధికార పార్టీ అధ్యక్ష, కార్యకర్తలు రాకపోవడాన్ని పలు అనుమానాలు వ్యక్తపరుస్తున్న పలు రాజకీయ పార్టీల కార్యకర్తలు.ఓటర్ల జాబితాలో అన్ని ఉల్టా పల్టా ఉన్నాయన్న నేతలు,మరణించిన వారి పేర్లను,వివాహనంతరం పెళ్లైన వారిని కూడా ఓటర్ల జాబితా నుండి తొలగించమని అధికారులను కోరారు.రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఓటర్ల జాబితాలో పేర్లను తప్పొప్పులు లేకుండా క్రమమైన పద్ధతిలో ప్రభుత్వం స్పష్టం చేయాలని సమావేశానికి వచ్చిన పలు పార్టీల అధ్యక్ష కార్యదర్శులు డిమాండ్ చేశారు.ఈ సమావేశానికి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు పెంబల్ల జానయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మందుల సత్యం,గజ్జల బాలరాజు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, మాజీ ఎంపిటిసి ఈద నిర్మలశరత్ బాబు,పగిళ్ల సతీష్,బండారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






## అవినీతికి పాల్పడుతున్న హాస్టల్ వార్డెన్ల పై చర్యలు తీసుకోవాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతికుమార్

**రామన్నపేట, ఆగస్టు 30 (జనంసాక్షి):**
రామన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఎస్సీ బాలికల వసతి గృహంలో అవినీతికి పాల్పడుతున్న వార్డెన్ పైన చర్యలు తీసుకోవాలని, గతంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతిపత్రం అందజేశామని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల శాంతి కుమార్ అన్నారు.గతంలో హాస్టల్ కు సంబంధించిన ప్రింటర్,కంప్యూటర్ పోయిందన్న ఆరోపణలతో ఏ ఎస్ డబ్ల్యు ఓ స్థాయిలో విచారణ కమిటీ వేసి దర్యాప్తు చేసిన విషయం తెలిసిందేనని ఉన్నట్టుండి శుక్రవారం ఉదయం 6 గంటల నుండి హాస్టల్లో ఏసీబీ అధికారులు సోదాలు చేయడం చూస్తుంటే హాస్టల్ వార్డెన్ ఎంత అవినీతి చేసిందోనని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ ,బీసీ బాలుర మరియు బాలికల వసతి గృహాల్లో హాస్టల్ వార్డెన్లు అనేక అవకతవకలు చేస్తూ అవినీతికి పాల్పడుతున్నారని వారి అవినీతిపైన ఏఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టి వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆఫీసర్ కి, మరియు బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆఫీసర్ కి అనేకసార్లు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వారి అవినీతిపైన వ్రాతపూర్వకంగా ఫిర్యాదులు చేశామని, అయినా కూడా యెదేచ్ఛగా సమయపాలన పాటించకుండా రిజిస్టర్లు మెయింటెన్ చేయకుండా అవినీతికి పాల్పడుతున్న హాస్టల్ వార్డెన్లపైన చర్యలు తీసుకోవాలని, నిరంతరం ఉన్నతాధికారుల పర్యవేక్షణ జరగాలని జిల్లాలో అవినీతికి పాల్పడుతున్న అధికారులను బయటికి తీసి వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు చిప్పలపల్లి వంశీ కుమార్ సిపిఐ జిల్లా నాయకులు ఎర్ర రమేష్ గౌడ్, నాయకులు దుబ్బాక గణేష్, కళ్లెం రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్



**హాలియా ఆగస్టు 30 జనంసాక్షి**
అనుముల మండలం, కొత్తపల్లి గ్రామం.. వురా పెద్ద సైదులు గారు అనారోగ్యం కారణంగా మరణించడం వలన వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన లినాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, పట్టణం అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి,పాక్స్ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఊర్లగొండ వెంకటయ్య, మార్కెట్ మాజీ డైరెక్టర్లు ఉడుతూరి శ్రీనివాస్ రెడ్డి, సురభి రాంబాబు, గ్రామ శాఖ అధ్యక్షుడు బూడిద శేఖర్,వురా అఖిల్, గార్లపాటి యల్లయ్య, నర్సింగ్ శ్రీను గౌడ్,వురా అంలేష్, వురా వెంకటయ్య తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

# విద్యార్థులు ఉన్నతంగా రాణించాలి

**10 జీపీఏ సాధించే విద్యార్థులకు 10వేల నగదు బహుమతి**

**ఘనంగా మహర్షి డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ పార్టీ వేడుకలు**



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల మహర్షి డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ పార్టీ వేడుకలను శనివారం జిల్లా కేంద్రంలోని సూర్యాపేట ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పల్లె నగేష్, కరస్పాండెంట్ నారాయణ ప్రవీణ్ రెడ్డి, చైర్మన్ జిన్నె రమాదేవి మాట్లాడుతూ తాము ఎలాంటి లాభాపేక్ష లేకుండా నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించేందుకు 2023లో మహర్షి డిగ్రీ కళాశాల తిరిగి ప్రారంభించామన్నారు.విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతంగా రాణించాలని అన్నారు.సెమిస్టర్ పరీక్షలలో 10కి 10 జీపీఏను సాధించే విద్యార్థులకు రూ.10 వేలు నగదు బహుమతిని అందజేస్తామన్నారు.తమ డిగ్రీ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ కోర్సును ఈ ఏడాది నుండి ప్రారంభించినట్లు తెలిపారు. యూనివర్సిటీ పరిధిలో తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నారని చెప్పారు.విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్యాన్ని సాధించే వరకు విశ్రమించవద్దని అన్నారు.తాము విద్యార్థులకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సెప్టెంబర్ 1న ఉచిత కంటి వైద్య శిబిరం

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి) :
జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో సెప్టెంబర్ 1న సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం సూర్యాపేట మండల అధ్యక్ష , కార్యదర్శులు దండ శ్యాంసుందర్ రెడ్డి, సుదగాని నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.మ్యాక్సీ విజన్ శరత్ లేజర్ కంటి హాస్పిటల్, వరంగల్ వారి సౌజన్యంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఈ వైద్య శిబిరంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పెన్షనర్లు, ఆరోగ్యశ్రీ కార్డు కలిగిన వారు, రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఎంపిడిఓకు వినతి



**చౌటుప్పల్, ఆగస్టు 30 (జనంసాక్షి):**
మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన ఓటర్ల జాబితా వార్డుల వారీగా సరైన పద్ధతిలో విభజన చేయాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరికటి నిరంజన్ గౌడ్ శనివారం ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఓటర్ల జాబితా విభజన ఏ ప్రాతిపదికన జరిగిందో స్పష్టంగా లేదని తెలిపారు. ఈ విభజనపై మరోసారి పూర్తిస్థాయిలో విశ్లేషించి, సరైన పద్ధతిలో జాబితాను రూపొందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అల్మాస్ పేట కృష్ణ, ఉపాధ్యక్షులు చిన్నంబాల రాజు కురుమ, మున్సిపాలిటీ యువత అధ్యక్షులు మునుకుంట్ల నరసింహ గౌడ్, నాయకులు ఆరుట్ల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



# రేబిస్ వ్యాధి పై అవగాహన సదస్సు

**హాలియా ఆగస్టు 30 జనంసాక్షి**
వీధి కుక్కలపై అప్రమత్తంగా ఉండాలని హాలియా మున్సిపల్ కమిషనర్ ఏం రామ దుర్గా రెడ్డి అన్నారు శనివారం నాడు ఆలియా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి బాపులే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో వీధి కుక్కల నియంత్రణ మరియు రే బీస్ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా మాటా ్లడుతూ రే బీస్ వ్యాధి గుంపులుగా కుక్కలు ఉన్నప్పుడు ఒంటరిగా వెళ్లకూడదని కుక్క కాటు జరిగిన పక్షంలో 24 గంటల లోపు రేబిస్ ఇంజక్షన్ వేయించుకోవాలని మున్సిపాలిటీ కట్టుటమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ లలిత స్కూల్ సిబ్బంది. మున్సిపల్ పర్యావరణ ఇంజనీరు రవికుమార్. బిల్ కలెక్టర్ శ్రీశైలం మున్సిపాల్ సిబ్బంది విద్యార్థులు చర్చలు పాల్గొన్నారు.



# వినాయక స్వామి దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

**హుజూర్ నగర్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోతి సంపత్ రెడ్డి**

**హుజూర్ నగర్, ఆగస్టు 30 (జనంసాక్షి):**
వినాయక స్వామి దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని హుజూర్ నగర్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోతి సంపత్ రెడ్డి అన్నారు. శనివారం హుజూర్ నగర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి విచ్చేసి వినాయక స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కమిటీ సభ్యులు వారికి శాలువాతో సత్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులమతాలకతీతంగా ఐక్యతతో ప్రతి సంవత్సరం వినాయక చవితి కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తూ, అన్నదానంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అకౌంటెంట్ శ్రీధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ వీరారెడ్డి, లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు గౌరవ అధ్యక్షులు సంజీవరెడ్డి, సలహాదారుల శంకర్రావు, సెక్రెటరీ ఇంద్ర రెడ్డి, ఉపాధ్యక్షులు రామిశెట్టి శ్రీనివాస్, సత్యనారాయణ, కమిటీ సభ్యులు ఈశ్వర చారి, వెంకట్ రెడ్డి, గడ్డం రాజు, అచ్చాలు సభ్యులు పాల్గొన్నారు.



# గండూరి షాపింగ్ మాల్‌ను ఆదరించాలి

**మాజీ రాజ్యసభ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్**



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
సూర్యాపేటలో గత రెండు దశాబ్దాల నుంచి ప్రజాసేవలో ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాలు, ఉత్సవాలు నిర్వహిస్తున్న గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో ఎంజి రోడ్డులో రిలయన్స్ ట్రెండ్స్ పక్కన ఏర్పాటు చేసిన గండూరి షాపింగ్ మాల్ ని పట్టణ ప్రజలు ఆదరించాలని మాజీ రాజ్యసభ ఎంపీ, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని ఎంజి రోడ్డులోని రిలయన్స్ ట్రెండ్స్ పక్కన గల గండూరి షాపింగ్ మాల్ లో పట్టు చీరల విభాగాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనను షాపింగ్ మాల్ యజమాని, పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ రాజ్యసభ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో గత 20 సంవత్సరాల నుండి వస్త్ర వ్యాపారంగంలో అనుభవం కలిగిన గండూరి కృపాకర్ నూతనంగా గండూరి షాపింగ్ మాల్ ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గండూరి పావని కృపాకర్ దంపతులు సూర్యాపేట పట్టణంలోని విద్యానగర్ నందు 45వ వార్డులో కౌన్సిలర్ గా ప్రజలకు సేవలు అందిస్తూ వారు అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. మన స్థానిక వ్యాపారులను ఆదరించి వారికి మనం అండగా నిలబడాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బండారు రాజా, షాపింగ్ మాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా జరపాలి



**ఖమ్మం, (జనం సాక్షి):**
సెప్టెంబర్ 1వ తేదీని పెన్షన్ విద్రోహ దినంగా జరపాలని టీఎన్జీవో ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాసరావు ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ఖమ్మంలోని టీఎన్జీవో భవన్లో టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా కార్యవర్గ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర టీజీఈ జెఎసి పిలుపుమేరకు సెప్టెంబర్ 1 ఉదయం ఖమ్మం లోని ఐ డి ఓ సి కార్యాలయం వద్ద ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు, నల్ల దుస్తులు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సెప్టెంబర్ 18వ తేదీన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరిగే బస్సు యాత్రలో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. అక్టోబర్ 12న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమంలో సకల ఉద్యోగులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎస్సీ అభివృద్ధి శాఖ ఉపసంచాలకులుగా పనిచేసే పదవి విరమణ చేయనున్న టీజీవో ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కస్తాల సత్యనారాయణ, టీఎన్జీవో జిల్లా ఉపాధ్యక్షుడు ఆయుష్ ప్రకాష్ ను సన్మానించారు. సమావేశంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్ , కేంద్ర సంఘం కార్యదర్శులు జెడ్ ఎస్ జైపాల్, విజయ్ కుమార్, గంగవరపు బాలకృష్ణ, అసోసియేట్ ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్, కోశాధికారి వల్లపు వెంకన్న , తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కోటపాటి రుక్మారావు, జిల్లా కార్యవర్గం, యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు, ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు, మహిళా విభాగం కార్యవర్గం పాల్గొన్నారు.



## గ్రంధాలయ పనుల్లో ఎక్కడ నాణ్యత లోపం లేకుండా చూడాలి

**హుజూర్ నగర్, ఆగస్టు 30 (జనంసాక్షి):**
పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రంధాలయం పనులలో ఎక్కడ నాణ్యత లోపం లేకుండా చూడాలని జిల్లా గ్రంధాలయం చైర్మన్ వంగవీటి రామారావు, జిల్లా గ్రంధాలయ సెక్రెటరీ బాలమ్మ లు అన్నారు. శనివారం హుజూర్ నగర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ తో కలిసి వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని గ్రంధాలయం నిర్మాణం నాణ్యత లోపాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ నాణ్యత లోపం లేకుండా చూడాలని వెంటనే పనులను తొందరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. త్వరలో నూతన గ్రంధాలయాన్ని ప్రారంభించ బోతున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ కంచర్ల శ్రీధర్ రెడ్డి, కస్తా మధు, తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ నాయకుడి కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్న భాస్కర్ రావు

**మిర్యాలగూడ, ఆగస్టు 30 (జనంసాక్షి)**
మిర్యాలగూడ పట్టణంలో ప్రకాష్ నగర్ కాలనీకి చెందిన బీఆర్ఎస్ నాయకులు షేక్ ఖాజా కుమార్తె వివాహం స్థానిక జేఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. వివాహ వేడుకలో మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పాల్గొన్నారు. నవ వధూవరులకు షాదీ ముబారక్ తెలిపారు. భాస్కర్ రావు వెంట రమావత్ భీంలా నాయక్, వింజం శ్రీధర్, ఐల వెంకన్న, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, ఎండీ షోయబ్, ప్రకాష్ నగర్ శ్రీను, కోల నాగరాజు, బీఆర్ఎస్ నాయకులు, ఖాజా కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కాలనీలో వినాయక మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన భాస్కర్ రావు

**మిర్యాలగూడ, ఆగస్టు 30 (జనంసాక్షి)**



నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడ పట్టణంలోని పలు వార్డుల్లో నవరాత్రోత్సవాల సందర్భంగా వివిధ రూపాల్లో ఏర్పాటు చేసిన గణనాథుల ప్రతిమలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. పలు చోట్ల గణేష్ మండపాలు సినిమా సెట్టింగ్ లను సైతం తలపిస్తున్నాయి. భక్త జనం పరవశం పొందుతున్నారు. గణనాథులను భక్తులు భారీగా దర్శించుకుని పూజలు నిర్వహిస్తున్నారు. 6వ వార్డు ఇందిరమ్మ కాలనీ లో మాజీ కౌన్సిలర్ స్రవంతి సాధినేని శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పూజ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించారు. భాస్కర్ రావు వెంట టీఎస్ ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహా రెడ్డి, నల్లగొండ జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మట్టపల్లి సైదయ్య యాదవ్, ఐల వెంకన్న, వింజం శ్రీధర్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, మాలావత్ రవీందర్ నాయక్, వర్కాల సురేష్, సాధినేని నాగేశ్వర రావు, కోల నాగరాజు, శివ,సుధాకర్, చిన్న,కాలని వాసులు, మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి : గాలి కొండలు గౌడ్

**గుర్రంపోడు ఆగస్టు 30(జనంసాక్షి)**
గుర్రంపోడు మండల వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని గుర్రంపోడు మండల కాంగ్రెస్ నాయకులు గాలి కొండలు(రమేష్ బాబు) గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన వినాయక ఉత్సవ కమిటీల నిర్వాహకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. గుర్రంపోడు మండల వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరుపు కోవాలని అన్నారు. కులమత బేధాలు లేకుండా సామరస్య వాతావరణంలో ఒకరికొకరు పరస్పర సహకారంతో ఉత్సవాలను జరుపుకోవాలని తెలిపారు. వినాయక మండపాల వద్ద రాత్రి సమయాల్లో విద్యుత్ స్తంభాల వద్ద కరెంటు తీగల




విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఇతరులను ఇబ్బంది పెట్టే విధంగా కాకుండా డీజే శబ్దాలను అదుపులో ఉంచుకొని ప్రశాంతమైన వాతావరణం లో వినాయక ఉత్సవాలను జరుపుకోవాలని అదేవిధంగా వినాయక నిమజ్జన సమయంలో ఎలాంటి అపసృతులు జరగకుండా యువకులు అప్రమత్తంగా ఉండి నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తిచేయాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్రంపోడు మండల కేంద్రంలోని వివిధ వినాయక మండపాల నిర్వాహకులు, మండల కేంద్ర యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లిలో ముసాయిదా ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాలపై సమావేశం

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 30 (జనంసాక్షి):**
పోచంపల్లి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం రోజున మండల స్థాయి అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం ఎంపీడీవో ఆర్. భాస్కర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచులు, వార్డ్ సభ్యుల కోసం రూపొందించిన ముసాయిదా ఓటర్ల జాబితా, ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను మండల పంచాయతీ అధికారి వివరించారు. అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించిన వివరాలను సమావేశంలో సమగ్రంగా చర్చించారు. మండల వ్యాప్తంగా ఓటర్ల సంఖ్య 27,497 కాగా, వీరిలో పురుషులు 13,733, మహిళలు 13,764 మంది ఉన్నారని తెలిపారు. మొత్తం 192 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయబడగా, మండలంలోని 21 గ్రామ పంచాయతీలకు సంబంధించిన వివరాలు సమావేశంలో ప్రస్తావనకు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





## ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
ప్రత్యేకతెలంగాణ రాష్ట్ర ఉద్యమ సాధనలో పాల్గొన్న ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్లు గోనె విజయ, ఖమ్మంపాటి లక్ష్మమ్మ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో సుమారు 1200 మంది అమరులైనారని, వారిని స్పూర్తిగా తీసుకొని మహిళలు కూడా కేసులకు భయపడకుండా ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా ఉద్యమ సాధనలో పాల్గొన్నారని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉద్యమకారులకు ఎన్నికల ముందు ఇచ్చిన 25 వేల రూపాయల పెన్షన్,250 గజాల ఇంటి స్థలం, నాలుగు గదుల ఇంటి నిర్మాణం, సాధారణ ప్రమాద భీమా, కార్పొరేట్ తరహాలో ఉచిత వైద్యం వంటి హామీలను తక్షణమే అమలు చేయాలని కోరారు. అస్సాం, ఒరిస్సా రాష్ట్రాల తరహాలో 100 ఎకరాల్లో స్మృతి వనం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే తమకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జెఏసి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పుట్టా సోమమ్మ, కార్యదర్శి నోముల ఉమా,పట్టణ అధ్యక్షురాలు బంటు ఎల్లమ్మ, కార్యదర్శి కొమ్మాండ్లపల్లి సుజాత,పట్టణ కమిటీ సభ్యులు మాచర్ల రామలక్ష్మి,సాయని సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

కన్నీటికి కరిగే గుణం ఆయన స్వభావం.. సంక్షేమ శాఖలో తనదైన ముద్ర వేసి, ఖమ్మం జిల్లాకు రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఘనుడాయన. 34 ఏళ్ల సుదీర్ఘ ఉద్యోగ ప్రస్థానం అంతా ఒకే లక్ష్యం - అణగారినవర్గాల అభివృద్ధి, పేదరికాన్ని జయించే మార్గం చూపడం. మానవ సేవలోనే అసలైన ఆనందం ఉందని నిరూపిస్తూ, ప్రస్థానం అంతా సామాన్య ప్రజల సంక్షేమానికే అంకితం చేసిన వ్యక్తిత్వం కస్తాల సత్యనారాయణది. ఎస్సీ సంక్షేమ శాఖలో గ్రేడ్-2 వసతి గృహ సంక్షేమ అధికారిగా ఉద్యోగ జీవితం ప్రారంభించి, డిప్యూటీ డైరెక్టర్ హోదా వరకు చేరిన ఈ ప్రయాణం వెనుక ఉన్న కృషి, నిబద్ధత ప్రతి ఒక్కరికి ఆదర్శం. 34 'వసంతా'ల 'కస్తాల' ఉద్యోగ ప్రస్థానంపై జనంసాక్షి అందిస్తున్న ప్రత్యేక కథనం...



# చీకటి జీవితాల్లో వెలుగులు నింపిన దివిటీ



## సేవా దీప్తి.. కస్తాల సత్యనారాయణ

- మానవత్వానికి అద్దం.. సంక్షేమానికి చిరునామా
- సంక్షేమ శాఖలో తనదైన ముద్ర
- 34 'వసంతా'ల వెలుగులు ఓ ఆదర్శ ప్రయాణం

**షేక్ సుభాన్, ఖమ్మం (జనంసాక్షి) :**

ఖమ్మం జిల్లా, వైరా మండలం, కొండకోడిమ గ్రామంలో కస్తాల సూర్య నారాయణ - రామ తులసమ్మ దంపతులకు మూడవ సంతానం. తండ్రి సూర్యనారాయణ ఉపాధ్యాయుడు. తాత కస్తాల వెంకటయ్య. ఈయన పట్వారీ, పోలీస్ పటేల్. తాత నుంచి అనేక సుగుణాలను అలవర్చు కున్నాడు. అన్నదమ్ముల్లో పెద్దవాడు నాగ కోటేశ్వరరావు (మాజీ సర్పంచ్), రెండవ అన్న వెంకటేశ్వరరావు (రిటైర్డ్ డిప్యూటీ తాసిల్దార్). సత్యనారాయణ ప్రాథమిక విద్యను కొండకుడిమ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో, ఆరు నుంచి పది తరగతుల వరకు రెబ్బవరం ప్రభుత్వ హైస్కూల్లో చదివారు. ఇంటర్మీడియట్, డిగ్రీ, విద్యలను కొత్తగూడెంలోని శ్రీరామ చంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పూర్తిచేశారు. కొత్తగూడెంలో చదివే రోజుల్లో వారి తండ్రి అక్కడ టీచర్ గా పనిచేసేవారు. వారే పిల్లలకు అన్నం వండుతూ వారిని కళాశాలకు పంపించేవారు. తల్లి గ్రామంలో వ్యవసాయ పనులు చూసుకునేవారు. సత్యనారాయణ చదువుకునే రోజుల్లోనే వ్యవసాయంపై మక్కువ చూపేవారు. తాత, నాయనమ్మ, మేనబావ కొండబాల కోటేశ్వరరావు ప్రోత్సాహం, తండ్రి ఆశయానికి అను గుణంగా కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గా యూనివర్సిటీలో బీఈడీ శిక్షణను పూర్తి చేశారు.



### వైవాహిక జీవితం

చదువుకునే రోజుల్లోనే సత్యనారాయణకు వివాహమైంది. కామేపల్లి మండలం లింగాల గ్రామానికి చెందిన తుమ్మలపల్లి జగన్నాథం- శాంతమ్మ కూతురు వసంతతో 1988లో వివాహమైంది. వీరికి ఇద్దరు కుమారులు. మొదటి కుమారుడు వంశీ సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా అమెరికాలో స్థిరపడగా, రెండవ కుమారుడు రఘు సాఫ్ట్వేర్ ఉద్యోగిగా హైదరాబాదులో స్థిరపడ్డారు. పిల్లల చదువు కొరకు వసంత చాలా కృషిచేశారు. ఒకవైపు పిల్లల చదువు, భర్త ప్రోత్సాహంతో మరోవైపు తను కూడా డిగ్రీ, పీజీ, బీఈడీ, తెలుగు పండిట్, విద్యలను పూర్తిచేసి ఖమ్మం నగరంలోని ప్రైవేట్ కళాశాలలో అధ్యాపకురాలుగా పనిచేస్తూ కుటుంబానికి ఆర్థిక ఆసరాగా నిలిచారు.

### ఉద్యోగ జీవితం

1991లో ఎంప్లాయిమెంట్ ఆఫీస్ ద్వారా పేరు నమోదు చేసుకు న్నారు. వెంటనే ఇంటర్వ్యూకి పిలుపు వచ్చింది. ఆ ఇంటర్వ్యూలో గ్రేడ్ 2 వార్డెన్ గా ఉద్యోగాన్ని పొందారు. ఆనాటి ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్ లక్ష్మీ పార్థసారథి భాస్కర్ చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాన్ని అందుకున్నారు. మొదటి పోస్టింగ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా వాజేడు గ్రామంలో తీసుకున్నారు. తాటాకు పాకలో ఉన్న ఈ వసతిగృహానికి శాశ్వత భవన నిర్మాణాన్ని మంజూరు చేయించిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఇక్కడ 1991-1993 వరకు పనిచేసి, 1993లో ముచ్చర్లకు బదిలీ అయ్యారు. అక్కడ గ్రామస్తులతో మమేకమై విద్యార్థులకు మంచి విద్యాబుద్ధులు నేర్పించారు. 1999లో ఖమ్మం (ఏ) హాస్టల్ కు బదిలీపై వచ్చారు. ఈ సమయంలోనే డిజేబుల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్లో కమ్యూనికేటివ్ రిలేటింగ్ ఆఫీసర్ గా కొద్ది నెలలు పనిచేశారు. 2002లో వసతి గృహ సంక్షేమ అధికారి (హెచ్‌డబ్ల్యుఓ) గ్రేడ్ వన్ ప్రమోషన్ తీసుకున్నారు. 2006లో ఏఎస్ డబ్ల్యూఓగా ప్రమోషన్ తీసుకొని వరంగల్ జిల్లా మరిపెడ బంగ్లాలో పనిచేశారు. అక్కడ నుంచి భద్రాచలంలో, కొత్తగూడెంలో, 2017లో మధిరలో పనిచేస్తూనే ఖమ్మం డిఎస్డబ్ల్యూఓగా పూర్తి అదనపు బాధ్యతలు తీసుకున్నారు. 2018లో రెగ్యులర్ డిఎస్డబ్ల్యూఓగా ఉద్యోగన్నతి పొందారు. 2020లో డిప్యూటీ డైరెక్టర్ గా ప్రమోషన్ తీసుకున్నారు. 2018 నుంచి 2021 వరకు ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా పనిచేశారు. ఈ కాలంలో దళితబంధు కార్యక్రమం అమలులో విశేషమైన కృషి సలిపి ప్రభుత్వం నుంచి ప్రశంసలు పొందారు.



### 23 సార్లు ప్రశంసా పత్రాలు

ఉద్యోగ జీవిత కాలంలో అనేక గొప్ప కార్యక్రమాలు చేసి వేలాదిమందికి విద్యాబుద్ధులు నేర్పించడంలో అమోఘమైన కృషికి మెచ్చి ఆనాటి కలెక్టర్లు 23 సార్లు ప్రశంస పత్రాలు అందజేశారు. కళాశాలలో విద్యార్థి నాయకుడిగా అనుభవంతో ఇటు ఉద్యోగంతో పాటు యూనియన్ పరంగా సత్యనారాయణ కృషిచేశారు. ఈసీ మెంబర్ గా యూనియన్ ప్రస్థానాన్ని ప్రారంభించి గెజిటెడ్ అధికారుల సంఘం కార్యదర్శిగా, అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. దివంగత మాజీ మంత్రి రాంరెడ్డి వెంకట్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, డిప్యూటీ స్పీకర్ మల్లు భట్టి విక్రమార్క, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ తో సన్నిహిత సంబంధాలు నెరిపి అన్ని రాజకీయ పార్టీలకు అజాతశత్రువుగా మారారు. జీవితకాలంలో ఎన్నో విమర్శలను, ఎన్నో ఆటుపోట్లను అధిగమించి సాంఘిక సంక్షేమ శాఖలో తనదైన ముద్ర వేశారు. గ్రేడ్ 2 వార్డెన్ గా ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించి డిప్యూటీ డైరెక్టర్ గా పదవి విరమణ చేయటం అనేది చాలా అరుదైన గొప్ప విషయం. ఉద్యోగ జీవితంలో ఎస్సీ విద్యార్థులకు సేవలు అందించడమే కాకుండా ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు ఫీజులు కట్టి నేటికీ చదివిస్తున్నారంటే ఆయన సేవా నిరతి అజరామరం.





### విశిష్ట వ్యక్తిత్వం ఆయన సొంతం :

**కోటపాటి రుక్మారావు,**

తెలంగాణ వసతిగృహ సంక్షేమఅధికారుల ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు

ప్రతీ విభాగం ఎదుగుదలలో నడిపించే నాయకత్వమే ప్రధానమైన శక్తి. ఆ శక్తి నిబద్ధత, కర్తవ్యనిష్ఠ, పారదర్శకత, సహానుభూతితో మిళితమైతే సిబ్బందికి ధైర్యం, నమ్మకం పెరుగుతుంది. ఇలాంటి ఆత్మవిశ్వాసాన్ని నింపుతూ, వసతి గృహ సంక్షేమాధికారుల పక్షాన అండగా నిలుస్తూ, వారి సమస్యలకు పరిష్కార మార్గాలు చూపిస్తూ, అభివృద్ధి దిశగా నడిపించిన వ్యక్తి కస్తాల సత్య నారాయణ. సంక్షేమాధికారులు ఎదుర్కొనే చిన్నా పెద్దా సమస్యలను ఆత్మీయంగా విని, వారికి భరోసా కలిగించడం మాత్రమే కాకుండా, సముచితమైన నిర్ణయాలతో వారిని ఉత్సాహపరచడం ఆయన ప్రత్యేకత. ఉద్యోగులు ఎదుర్కొనే సవాళ్లను తనవిగా భావించి, ఆచరణాత్మక మార్గాలను సూచించడం ద్వారా వసతి గృహాల అభివృద్ధి దిశలో ఆయన కృషి ప్రత్యేకం.

